దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

వార్తాప్రభ
RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 228 | ది. 15-11-2024 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# సమస్యలను, సవాళ్ల ను ఎదురించి నిలబడిన యోధుడు రఘురామకృష్ణంరాజు

- వేధింపులకు భయపడి ఉంటే నేడు ఈ స్థానానికి వచ్చేవారు కాదు
- గత పాలకుల ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదానికి రాఘురామ కస్టడీ టార్చర్ ఒక ఉదాహరణ
- ప్రశ్నించిన సొంత పార్టీ ఎంపీని హింసించిన ఘటన దేశ రాజకీయాల్లో మరొకటి లేదు
- రైలు భోగీ తగలబెట్టి అయినా ఎంపిని చంపాలని నాడు ఆలోచన చేశారు
- రఘురామను నాడు రాష్ట్రానికి రానివ్వని వారు నేడు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది
- ఇదే దేవుడు రాసిన స్క్రిప్ట్...ప్రజాస్వామ్య గొప్పతనం
- ప్రతిపక్ష హోదా ప్రజలు ఇస్తే వచ్చేది...నాయకులు ఇచ్చేది కాదు
- శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు
- డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన రఘురామకృష్ణరాజుకు శుభాకాంక్షలు తెలిపి... సహచర నేతలతో కలిసి కుర్చీలో ఆశీనులను చేసిన సీఎం చంద్రబాబు





**అమరావతి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** 'సభాపతి కుర్చీకి రఘురామ కృష్ణరాజు నిండుతనం తెచ్చారు. డిప్యూటీ స్పీకర్ గా కొత్త బాధ్యతల్లో ఆయన్ను చూస్తుంటే సంతోషంగా ఉంది. కుర్చీ ఔన్నత్యాన్ని మరింత పెంచేలా సభలో వ్యవహరించాలని కోరుతున్నా. ఎంతో మంది యువ నాయకులకు రఘురామకృష్ణరాజు ఆదర్శంగా నిలుస్తారు' అని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. శాసనసభ ఉప సభాపతి గా ఎన్నికైన రఘురామకృష్ణరాజుకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, సభ్యులతో కలిసి రఘురామకృష్ణరాజును సభాపతి కుర్చీవరకు తీసుకెళ్లి ఆసీనులను చేశారు. అనంతరం సీఎం మాట్లాడారు.

**ట్రిపుల్ ఆర్ సినిమాలాగే పొలిటికల్ ట్రిపుల్ ఆర్ సంచలనం సృష్టించారు..** 'సినిమా రంగంలో ఆర్ఆర్ఆర్ చిత్రం ఎంత సంచలనం సృష్టించిందో...నేటి రాజకీయాలలో ఆర్ఆర్ఆర్(రఘురామ కృష్ణరాజు) చరిత్ర కూడా అంత సంచలనం సృష్టించింది. ఆర్ఆర్ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత ఫేమస్ అయిందో రఘురామకృష్ణరాజు చేపట్టిన రచ్చబండ కార్యక్రమం కూడా అలాగే ఫేమస్ అయింది. జీవితంలో ఒక్కోసారి సమస్యలు వస్తాయి. వచ్చిన సమస్యలను ధైర్యంగా రఘురామ ఎదుర్కొన్నారు. పారిశ్రామిక వేత్తగా, రాజకీయ వేత్తగా రఘురామకృష్ణరాజు గుర్తింపు తెచ్చుకున్నారు. రఘురామకృష్ణరాజు రాజకీయ కుటుంబం నుండి వచ్చారు. వారి తాత జీఎస్ రాజు 1958 నుండి 64 వరకు ఏపీ లెజిస్లేటివ్ కౌన్సిల్ కు మొదటి డిప్యూటీ చైర్మన్ గా ఉన్నారు. 2019లో నర్సాపురం ఎంపీగా రఘురామకృష్ణరాజు గెలిచారు. ఆయన ఆలోచనా విధానం, వ్యక్తిత్వం వేరు. కల్మషం లేకుండా మాట్లాడతారు. ఏవైనా తప్పులుంటే కుండ బద్దలు కొట్టినట్లు చెప్తారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపడంతోనే టార్చర్ అనుభవించారు. గత ప్రభుత్వం టెర్రరిజాన్ని ప్రోత్సహించింది. సొంత పార్టీ ఎంపీ విభేదిస్తే ఎవరైనా దూరంగా ఉంటారు. కానీ ఆయనపై వ్యక్తిగతంగా కక్షగట్టి కుట్ర పన్నారు. బెదిరించి, భయపెట్టాలని చూశారు...అయినా తగ్గలేదు. రాజద్రోహం కేసు పెట్టారు. 2021లో మే 14న ఆయన పుట్టిన రోజునాడే అరెస్టు చేసి పైశాచిక ఆనందం పొందారు. పోలీస్ కస్టడీలో టార్చర్ పెట్టడం సంచలనం అయింది. కొంతమంది ఐపీఎస్ ల ద్వారా ఒక ఎంపీని హింసించిన ఘటన దేశ రాజకీయాల్లో ఎప్పుడూ లేదు...ఇదే మొదటిది..ఆఖరి సంఘటనగా ఉంటుంది. ప్రభుత్వాన్ని కూలదోయడానికి టీవీ5, ఏబీఎన్ తో కలిసి కుట్రలు కుట్రలు చేశారని కేసులు పెట్టారు. కేసు పెట్టిన గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి మధ్యాహ్నంకే అరెస్టు చేశారు. శుక్రవారం వస్తే రాష్ట్రంలో కూల్చివేతలు, అరెస్టులు జరిగేవి. శుక్రవారం సాయంకాలం అరెస్టు చేస్తారు...శని, ఆదివారాలు కోర్టులకు సెలవులు కాబట్టి. రాష్ట్రంలో ఎవర్ని అరెస్టు చేసినా పార్టీలతో సంబంధం లేకుండా పోరాడి బయటకు తీసుకొచ్చాం. రఘురామకృష్ణరాజు కేసును నేనే స్వయంగా పర్యవేక్షించాను. అరెస్టు చేసి కస్టడీలో ముసుగు వేసి ఐదుగురు పోలీసులతో కొట్టించారు.' అని అన్నారు.

**భోగీకి నిప్పుపెట్టి అంతమొందించాలని పన్నాగం..** 'రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాళ్లతో కాళ్లు కట్టేసి లాఠీలు, రబ్బరు బెల్టుతో కొట్టించారు. హార్ట్ సర్జరీ చేసుకున్నారన్న కనికరం కూడా లేకుండా ఛాతీపై కొట్టారు. సీఎం బెయిల్ రద్దు చేయమంటావా అని తీవ్రంగా బూతులు తిడుతూ కొట్టారు. కస్టడీలో కొట్టిన విషయం కోర్టులో చెప్తే మళ్లీ కస్టడీలోనే చంపేస్తాం అని బెదిరించారు. అయినా మెజిస్ట్రేట్ వద్ద తనను కొట్టినట్లు ధైర్యంగా రఘురామకృష్ణరాజు చెప్పారు. మెడికల్ రిపోర్టులు కూడా తారుమారు చేశారు. కక్ష మళ్లీ అంతటితో ఆగలేదు. నర్సాపురంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఆవిష్కరణకు ప్రధాని వచ్చారు. స్థానిక ఎంపీ కావడంతో రఘురామకృష్ణరాజు కూడా వెళ్లడానికి ప్రయత్నిస్తే భోగీ తగలబెట్టి మట్టుబెట్టాలని చూశారు. ఐదేళ్ల పాటు సొంత నియోజకవర్గానికి రాలేకపోయారు. దీంతో రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు జరిగిన పరిణామాలు వివరించి ఆదరణ పొందారు. అందుకే ట్రిపుల్ ఆర్ సినిమా మాదిరి ఈయన కూడా రఘురామకృష్ణరాజు కూడా సంచలనం అయ్యారు. దేశంలో ఇలాంటి ఘటన ఎక్కడైనా జరిగిందా అని అధ్యయనం చేశాను. నేను జైల్లో ఉన్నప్పుడు నా రూములో సీసీ కెమెరాలు పెట్టి నా కదలికలు చూడాలని చూశారు. రఘురామకృష్ణరాజును కూడా కొట్టి సీసీ కెమెరాల్లో చూసి రాక్షసానందం పొందారు. ఈ విషయం మొదట నమ్మలేదు...కానీ నా అరెస్టు సమయంలో గదిలో సీసీ పెట్టి చూడాలని ప్రయత్నించారని తెలిసినప్పుడు నా అభిప్రాయం నిజమైంది.

# మరాఠా ఎన్నిక ప్రచారంలో తెలుగు 'ఆంధీ'

- మహారాష్ట్ర ఎన్డీఏ కూటమి పక్షాన ప్రచారానికి "పవన్ కళ్యాణ్"
- బీజేపీ పెద్దల అభ్యర్ధనను గౌరవించిన 'జనసేనాని'
- ఈనెల 16, 17 తేదీల్లో పవన్ ప్రచారానికి షెడ్యూల్ ఖరారు



**అమరావతి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** "యే పవన్ నహీ హై..ఆంధీ హై (అతను గాలి కాదు. తుఫాను)." అని కొద్దినెలల కిందట ఎన్డీఏ ఎంపీల సమావేశంలో ప్రముఖ నటులు, రాజకీయవేత్త, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌ను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా పరిచయం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలు – 2024, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేసిన అన్ని స్థానాలను గెలుచుకోవడం ద్వారా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ చారిత్రాత్మక విజయంతో రాజకీయ రంగాన్ని తుఫానుగా తీసుకున్నందున ఉరుములతో కూడిన కరతాళ ధ్వనుల మధ్య ఈ వ్యాఖ్య వచ్చింది. సరిగ్గా ఇప్పుడు అదే పొలిటికల్ పెను (ఆంధీ) తుఫాను అస్త్రంగా మహారాష్ట్ర ఎన్నికల్లోనూ విజయం సాధించాలని ఎన్డీఏ కూటమి (బీజేపీ) పెద్దలు ప్రధాని మోదీ, అమిత్ షా వ్యూహం రచించారు. ఇందులో భాగంగా ఇటీవల ఢిల్లీ టూర్ వెళ్ళిన ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ను మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి ఆహ్వానించారు. తనపై నమ్మకంతో వారు అప్పగించే ఎన్నికల ప్రచార బాధ్యతల అభ్యర్ధనపై మారు మాట్లాడకుండా పవన్ కళ్యాణ్ అంగీకారం తెలిపారు. వారి ఎన్నికల ప్రచారానికి సైతం షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 16, 17 తేదీల్లో పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొంటారు.

**పవన్ ఛరిష్మా అస్త్రంగా..:** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కీలకంగా వ్యవహరించనున్నారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. కేంద్రంలోని బీజేపీ పెద్దలకు, ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు మధ్య వారధిలా పనిచేసిన పవన్ కళ్యాణ్ కూటమి ఏర్పాటు చేయడంలో సక్సెస్ అయ్యారు. అంతేకాకుండా, ఏపీలో ఎన్నికల ప్రచారానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా వంటి అగ్రనేతలను తీసుకురాగలిగారు. ఇటు, ఏపీతో పాటు దేశవ్యాప్తంగా ఎన్డీఏ విజయదుందుభి మోగించడం, ఏపీలో కూటమి తరపున గెలుపొందిన ఎంపీలు మోదీ సర్కార్ ఏర్పాటులో కీలకం కావడంతో పవన్ కళ్యాణ్ గారి ప్రాధాన్యత పెరిగింది. ఈ క్రమంలోనే పవన్ ని 'ఆంధీ'(తుఫాన్) తో పోల్చుతూ ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ క్రమంలోనే ఈ తుఫానును మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకోవాలని ప్రధాని మోదీ భావించారు.

**తెలుగు ప్రజల ఆదరణ నేపథ్యంలో..:** మహారాష్ట్రలోని తెలుగు వారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో పవన్ కళ్యాణ్ ఈ నెల 16, 17 తేదీల్లో బీజేపీ తరపున ప్రచారం చేయనున్నారు. ఇందుకోసం బీజేపీ సీనియర్ నేతలు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. మొన్నామధ్య జరిగిన తమిళనాడు ఎన్నికలలోనూ పవన్ కళ్యాణ్ బీజేపీ తరపున ప్రచారం చేశారు. పవన్ కళ్యాణ్ కి ఉన్న సినీ గ్లామర్ తో పాటు సనాతన ధర్మం కోసం పవన్ చేస్తోన్న పోరాటం వంటి విషయాల నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో ఆయన కీలకంగా మారబోతున్నారని జాతీయస్థాయిలో విశ్లేషకుల చర్చ గమనార్హం.

# మీ భవిష్యత్తునే రాష్ట్ర భవిష్యత్తుగా చూస్తాం

- నెహ్రూ ఆలోచనలను ముందుకు తీసుకుపోతున్న ప్రజా ప్రభుత్వం
- పదేళ్లు పాలన చేసిన బిఆర్ఎస్ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదు
- పాఠశాల ప్రారంభం రోజునే పుస్తకాలు, యూనిఫార్మ్స్ ఇచ్చిన ఘనత ప్రజా ప్రభుత్వానిదే
- ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవం లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి




**హైదరాబాద్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మీ భవిష్యత్తు ..రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం చూస్తుంది. ఎన్ని ఒడిదుడుకులు అయినా ఎదుర్కొంటాం.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "భవిష్యత్తు ఈ రోజు కోసం సిద్ధపడే వారిదే" అని చెప్పిన మహనీయుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆలోచనలను ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకుపోతున్నదని అన్నారు. విద్య వ్యవస్థకు పునాదులు వేసిన నెహ్రూ బాటలోనే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ఐదు వేల కోట్ల రూపాయలు వెచ్చించిందని వెల్లడించారు. అదే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలల మరమ్మత్తులకు 100 కోట్లకు పైగా కేటాయించి విద్యార్థులకు సకల సౌకర్యాలు వసతులు కల్పించిందన్నారు. గత 10 ఏళ్లు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పోషకాహారం అందించడానికి మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రి మండలి సభ్యులందరం ఆలోచన చేసి విద్యార్థులకు 40% మెస్ చార్జీలు పెంచామన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల ప్రారంభం రోజున విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫార్మ్ అందించలేదన్నారు. ప్రజా ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం పాఠశాల ప్రారంభమైన రోజునే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను అందించిందని వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత గుండు సూది సైతం ఉత్పత్తి చేయలేని ఈ దేశంలో పంచవర్ష ప్రణాళికలు ఏర్పాటు చేసి భారతదేశం యొక్క పారిశ్రామికీకరణ, శాస్త్రీయ అభివృద్ధి, విద్యా విస్తరణకు నెహ్రూ పునాదులు వేసినందునే అంతరిక్షంలోకి రాకెట్లను పంపే అభివృద్ధికి దేశం పురోగతి చెందిందని వెల్లడించారు. ఆధునిక దేవాలయాలు పిలుచుకునే బహులార్థక సార్థక ప్రాజెక్టులు ఆయన ఆలోచనలే అని చెప్పారు. కృష్ణానదిపై నాగార్జునసాగర్, గోదావరి నదిపై ఎస్సారెస్పీ ప్రాజెక్టులు నిర్మించి ఈ రాష్ట్రం మీదుగా రెండు జీవ నదులు పారించేందుకు చాచా నెహ్రూ వేసిన పునాదుల ఫలితంగానే తెలంగాణలో లక్షల ఎకరాలకు, వేల గ్రామాలకు సాగు తాగు నీరు అందుతున్నదన్నారు.

# చేనేత, జౌళి శాఖ, ఆద్యం మధ్య అవగాహన ఒప్పందం

- నిరంతర పనిని కల్పించటమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు



**విజయవాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని చేనేత కార్మికులకు నిరంతర పనిని కల్పించటమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలు సత్ ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్ర చేనేత జౌళి శాఖ ఈక్రమంలో ఆదాత్యా బిర్లా గ్రూపుకు చెందిన "ఆద్యం" హ్యాండ్-వోవెన్ తో కలిసి ముందడుగు వేసేందుకు సిద్దం అయ్యింది. హైదరాబాద్ వేదికగా గురువారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి, ఆద్యం ప్రతినిధి మనిష్ సక్సేనాలు పరస్పరం అవగాహన ఒప్పందాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా రేఖారాణి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేనేతల అభ్యున్నతే ధ్యేయంగా తమశాఖను నడిపిస్తున్నారన్నారు. చేనేత ఉత్పతులకు తగిన మార్కెటింగ్ సౌకర్యం కల్పించి, వాటికీ మెరుగైన ప్రాచుర్యం కల్పించాలన్న సిఎం ఆదేశాల మేరకు చేనేత, జౌళి శాఖ వివిధ సంస్థలతో కలిసి పనిచేసేందుకు సంప్రదింపులు జరుపుతోందన్నారు. ప్రస్తుత ఒప్పందంలో భాగంగా ఆదిత్య బిర్లా గ్రూప్ రాష్ట్ర చేనేత ఉత్పత్తులైన ఉప్పాడ (కాటన్ జమధాని), పులగుర్త (మల్కా ఖాదీ), అంగర (కాటన్ చీరలు) వెంకటగిరి (కాటన్ చీరలు), కోడుమూరు గద్వాల్ కాటన్ చీరలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశం కల్పిస్తారని రేఖా రాణి వివరించారు. అవగాహనా ఒప్పందం ఫలితంగా కార్మికులకు నిరంతరం పని కల్పించే సదవకాశం లభిస్తుందన్నారు. ఆదిత్య బిర్లా గ్రూప్ ప్రస్తుతం భారతదేశంలోని వారణాసి, పోచంపల్లి, భుజ్ ప్రాంతాలలోని నేత సంఘాలతో కలిసి పనిచేస్తుందన్నారు. చేనేత బ్రాండ్ యొక్క ప్రతిష్ఠను ఇనుమడింపచేసి, దేశంలోని అత్యుత్తమ కళాకారుల నైపుణ్యానికి మద్దతును అందిస్తూ, దేశ వ్యాప్తంగా విక్రయాలను ప్రోత్సహించటం ఆద్యం కీలక ఉద్దేశ్యంగా ఉందన్నారు. తద్వారా చేనేత కార్మికుల జీవన ప్రమాణాలు పెంపొందుతాయని, మరోవైపు తరతరాలుగా వస్తున్న పురాతన నేత పద్ధతులను సంరక్షించి, అదే సమయంలో వారి వారసత్వం యొక్క నిజమైన నైపుణ్య పద్ధతులకు ప్రపంచవ్యాప్తంగా తగిన ప్రచారం లభింప చేస్తారని చేనేత జౌళి శాఖ కమీషనర్ రేఖారాణి వివరించారు.

**చేనేత ఉత్పత్తులలో అగ్రగామి రాష్ట్రం ఎపి**

చేతితో నేసిన బట్టల ఉత్పత్తిలో భారతదేశంలోని ముఖ్యమైన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. రాష్ట్రంలో 1,77,447 చేనేత కార్మికులు పని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత పరిశ్రమ తరతరాలుగా అభివృద్ధి చెందిన గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది. చేనేత పరిశ్రమ ఎల్లప్పుడూ జీవనోపాధిని కల్పించడం మరియు మానవ సృజనాత్మకతను ప్రదర్శించే మాధ్యమంగా ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంది. ప్రతి జిల్లాలో విలక్షణమైన చేనేత రకాలను స్థానిక చేనేత కార్మికులు ఉత్పత్తి చేస్తున్నారు. రాష్ట్రంలో 35 ఓడిఓపి చేనేత ఉత్పత్తులు గుర్తించబడ్డాయి, వాటిలో 4 ఉత్పత్తులైన ఉప్పాడ జమధాని చీరలు, మంగళగిరి చీరలు, వెంకటగిరి చీరలు మరియు ధర్మవరం సిల్క్ చీరలు, పావడాలు జియోగ్రాఫికల్ ఇండికేషన్ హోదాను కలిగి ఉన్నాయి. ఇవి ఆ ప్రాంతం యొక్క సంస్కృతి సంప్రదాయాలను , కళాత్మకతను ప్రతిబింబిస్తాయి.

# దుర్గగుడి అభివృద్ధి కి మాస్టర్ ప్లాన్ రూపొందించిన శాసనసభ్యులు



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో అభివృద్ధి పనుల కోసం రూపొందించిన మాస్టర్ ప్లాన్ తుదిమెరుగులు దిద్దుకుంటోంది. ఈ మేరకు శాసనసభ్యులు సుజనా చౌదరి ఆలయాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరచనున్నారు. ఫలితంగా రానున్న కాలంలో భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేసేందుకు ఈ మాస్టర్ ప్లాన్ దోహదపడనుందని భావిస్తున్నారు. గురువారం తాడిగడప లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దుర్గగుడి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. త్వరలో జరగబోయే భవాని దీక్షల విరమణ, కొండపైకి (ఎస్కలేటర్లు) లిఫ్ట్ ల ఏర్పాటు క్యూ లైన్లలో భక్తులకు దాహార్తి తీర్చడం కోసం ఆర్ఓ ప్లాంట్ల ఏర్పాట్లు పరిశీలన ఉచిత అన్నప్రసాదాలు మరియు దుర్గగుడి అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ ఏర్పాటుచేసి దుర్గగుడి ఈవో కె ఎస్ రామారావు, టెక్నికల్ టీం కొండలరావు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఎమ్మెల్యే సుజనా సమీక్ష నిర్వహించారు. ఆలయ అభివృద్ధిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని సదుపాయాలని మెరుగుపరుస్తూ చేయవలసిన పనులను వివరించి సలహాలు, సూచనలను సుజన చౌదరి స్వీకరించారు.

# ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

- విజయవాడ పశ్చిమశాసనసభ్యులు సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** వైసిపి ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్తంగా తయారైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. గురువారం శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తీసుకున్న అనాలోచిత నిర్ణయం వలన వైసిపి గద్దెనెక్కి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందన్నారు. వైసిపి పాలన పీడకలగా మర్చిపోయి భవిష్యత్తు పైన దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం ప్రధాని మోడీ సమర్థవంతమైన పాలనపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండమైన విజయాన్ని అందించారని తెలిపారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిలిచిపోయిన ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను రాజధాని అమరావతి అభివృద్ధిని యజ్ఞంలా పూర్తి చేసి సంపద సృష్టించాలన్నారు. అమరావతి రాజధానిగా ఉండాలని గడచిన ఐదేళ్లుగా రాజధాని ప్రాంత రైతులు చేసిన ఉద్యమాలకు సంఘీభావం తెలిపి వారికి అండగా నిలబడ్డామన్నారు. రానున్న రోజుల్లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రాజధాని అమరావతి ని పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సుజనా చౌదరి కోరారు.

# అసంక్రమిత వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు సర్వే! - జిల్లా అదనపు వైద్యాధికారి ఖాదర్ వలి



**పొదలకూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పట్టణంలోని ఎమ్మార్వో కాలనీలో గురువారం జిల్లా అదనపు వైద్యాధికారి షేక్ ఖాదర్ వలి పర్యటించారు. అసంక్రమిత వ్యాధులు సంక్రమించకుండా ముందస్తు సర్వే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే వల్ల లెప్రసీ, షుగర్, బిపీ, క్యాన్సర్ లాంటి వ్యాధులను ముందే గమనించి తగు చికిత్స అందించడం జరుగుతుందన్నారు. కావున సర్వే సమయంలో వైద్య సిబ్బంది అడిగిన ప్రశ్నలకు ప్రజలు జవాబులు చెబుతూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పొదలకూరు వైద్యాధికారి డాక్టర్ కిరణ్ రిషిత, ఆరోగ్య పర్యవేక్షకులు మసదతాన్ బీ, టీబీ సూపర్వైజర్ విజయ్, ఆరోగ్య సహాయకులు సాని శివప్రసాద్, సుమాంజలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

**దస్తావేజు పోయినది**

నా క్లయింటు అయిన విజయవాడ అర్బన్, విద్యాధరపురం, యద్దనపూడివారి వీధి, డోరు నెం.1-3-28/26రు కాపురస్తురాలు తమిరి నారాయణరావు గారి భార్య తమిరి రాజేశ్వరి గారు వారికి సంబంధించిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు ఆఫీసులో ది.9-9-1983వ తేదీన నెం.5819/1983రుగా రిజిష్టరు కాబడిన ఒరిజినల్ దఖలు లింకు దస్తావేజును తీసుకొని భవానీపురంలో జిరాక్సు సెంటర్‌కు వెళ్ళుచుండగా మార్గమధ్యములో కవర్‌లో ఉంచిన దస్తావేజు జారిపడిపోయినది. పరిసర ప్రాంతంలో వెదకినను యిప్పటివరకు దొరకలేదు. కావున సదరు దస్తావేజును ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు, లావాదేవీలు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ దస్తావేజు దొరికిన యెడల నాకుగానీ, నా క్లయింటుకు గానీ తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని తెలియజేయడమైనది. సదరు దస్తావేజును ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగి యుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాము.

దొడ్ల లక్ష్మణరావు, బి.ఎ., ఎల్.ఎల్.బి.
టీచర్స్ కాలనీ, 2వ లైన్, ముత్యాలంపాడు,
విజయవాడ-520011.
సెల్ నెం.9440326897, 9398828872

# విద్యార్థుల ప్రతిభకు వేదిక కౌశల్



**కాకినాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** విద్యార్థుల ప్రతిభకు వేదిక కౌశల్ అని కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు అన్నారు.కౌశల్ ప్రతిభ పోటీలకు విద్యార్థుల నమోదు చేసుకోవలసినదిగా నాడు బచ్చు రామం మునిసిపల్ కార్పోరేషన్ బాలికోన్నత పాఠశాల, చర్చి స్క్వేర్, జగన్నాధపురం నందు ప్రసారాన్ని( క్యాంపెన్) నిర్వహించారు. భారతీయ విజ్ఞాన మండల్,ఆంధ్ర ప్రదేశ్ సైన్స్ సిటీ సంయుక్త ఆధ్వర్యం లో కౌశల్-2024 నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కౌశల్ సహకరిస్తుందన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులు మాత్రమే ఈ పోటీలకు అర్హులు అని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి.ఎస్.ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ యాజమాన్యంలో పాఠశాల చదువుతున్న విద్యార్థులకు కుశల్ చక్కటి వేదికన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్.బి.ఎస్ సరోజిని దేవి,ఎల్.ఎస్.సి నంద కుమారి, వి.యు.ఎస్ శిరీష, పాఠశాల కౌశల్ టీమ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నెహ్రూ ని ఆదర్శంగా తీసుకోవాలి-డా.కె.అప్పారావు





**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరు శాంతిదూత జవహర్ లాల్ నెహ్రుని ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు అన్నారు. బాలల దినోత్సవా న్ని పురస్కరించుకొని కళాశాల యన్.యస్.యస్. యూనిట్ ఆధ్వర్యం లో మాదాల బుల్లియ్య బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ విద్యార్థి నులకు పలు రకాల పోటీలను పాఠశాల స్థాయిలో నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని, చదువుతో పాటు మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించా రు. జవహర్ లాల్ నెహ్రుని ఆదర్శంగా తీసుకొని వారి అడుగు జాడలలో నడవాలని ఆకాంక్షించారు.అలాగే విద్యార్థినిలకు చదువుతో పాటు నేటి పోటి ప్రపంచంలో రాణించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తా యని తెలిపారు.ఈ పోటిలకు విద్యార్థి నుల నుంచి మంచి స్పందన వచ్చిందని తెలిపారు.కళాశాల జాతీయ సేవా పథకం అధికారి డా.బి.శివహరిప్రసాద్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు విద్యావ్యవస్థ లో ఎన్నో సంస్కరణలు తెచ్చారని, శాంతికి చిహ్నమైన నెహ్రు ను అలాగే ఆయన వ్యక్తిత్వాన్ని ఆదర్శం గా తీసుకోవాలని కోరారు.అనంతరం పోటీలలో విజేతలైన విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు బహుమ తులు అందజేసి అభినందనలు తెలియచేశారు.విద్యార్థులకు బహుమ తులు అందచేసిన లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాని కి,జాతీయ సేవా పథకం కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల యన్.యస్. యస్. ప్రోగ్రాం అధికారి డా.బి.శివ హరిప్రసాద్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మైలవరం సబ్ బ్రాంచ్ సెక్రటరీ అండ్ ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి, ఎల్ నరేంద్ర,పాఠశాల ప్రధానోపా ధ్యాయురా లు లక్ష్మి, తులసి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ ఎమ్.బాబు రావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు





**జి.కొండూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ హాజరయ్యారు.ఈ సందర్భగా ఎంపీపీ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు పిల్లల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీని ప్రారంభించి, భారతదేశంలోని పిల్లల అభివృద్ధికి కృషి ఎనలేని కృషి చేశారన్నారు. చదువు మనకు జ్ఞానాన్ని ఇస్తుందని,పిల్లలు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి, దేశానికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ కెడిసిసి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు,మైలవరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వు య్యురు నరసింహారావు,టిఎన్ టియు సి నాయకులు బూరుసు శివ, పజ్జూరు శ్రీనివాసరావు, పజ్జూరు కొండలరావు, లైబ్రరియన్ విజయ, విద్యార్థులు పాల్గొ న్నారు.

# గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు





**జి.కొండూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక గ్రంథాలయంలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ వేము లకొండ లక్ష్మీ తిరుపతమ్మ హాజరయ్యారు. ఈ సందర్భగా ఎంపీపీ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రు పిల్లల కోసం చిల్డ్రన్ ఫిల్మ్ సొసైటీని ప్రారంభించి, భారతదేశం లోని పిల్లల అభివృద్ధికి కృషి ఎనలేని కృషి చేశారన్నారు. చదువు మనకు జ్ఞానాన్ని ఇస్తుందని,పిల్లలు బాగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, మీ గ్రామానికి, దేశానికీ మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ కెడిసిసి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు,మైలవరం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వు య్యురు నరసింహారావు,టిఎన్ టియు సి నాయకులు బూరుసు శివ, పజ్జూరు శ్రీనివాసరావు,పజ్జూరు కొండలరావు, లైబ్రరియన్ విజయ, విద్యార్థులు పాల్గొ న్నారు.

# అంతర్గత రోడ్లు పరిశీలన



**విస్సన్నపేట,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్ల దేవరపల్లి గ్రామంలో అంతర్గత రోడ్లను ఎంపీపీ పీఎం వనజాక్షి రాజేష్ ఎంపీడీవో చిన్న రాట్నాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తెల్లదేవరపల్లి టిడిపి సీనియర్ నాయకులు రాయల సురేష్( రాజా) పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు

**విస్సన్నపేట,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవ ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలు లైబ్రరీ అండ్ పి భాను ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఆహ్వానించిన పెద్దలు మాట్లాడుతూ నవంబర్ 14వ తేదీ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుపుకోవడం ఆనందంగా ఉన్నది అన్నారు. మనం ఎటు వెళ్లకుండా కాలు కదపకుండా కొత్త ప్రపంచంలో వివరింపజేసి కొంగొత్త అనుభవాలను అనుభూతులను మనం ఆస్వాదిస్తూ మానసిక ఉల్లాసంతో మరపురాని మరువలేని మధురమైన మహోన్నతమైన జ్ఞానాన్ని సమర్థించగలిగిన పుస్తక భాండాగారం లైబ్రరీలని వారు చెప్పారు. ఈరోజు సోషల్ మీడియా విప్లవాత్మకంగా వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ టెలిగ్రామ్ యూట్యూబ్ తదితర శాఖల ద్వారా ముందుకు వెళుతున్న తర్జుమా చేయలేని గ్రంథాలను వెతికేందుకు సమగ్ర సమాచారం సేకరించేందుకు ఇప్పటికీ గ్రంథాలయాల పైన ఆధారపడి ఎందరో ఉండటం జరుగుతుందన్నారు. కొన్ని గ్రంథాలను తర్జుమా చేయలేని పరిస్థితిలో సేమ్ టు సేమ్ ఫోటోలు ద్వారా వీడియోలు ద్వారా అప్లోడ్ చేయడం అందరికీ తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి ఎంపీపీ పీఎం మజాక్షి రాజేష్ ఎంపీడీవో చిన రాట్నాలు కూటమి నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు, తోకల సుమ షేక్ యాసిన్ వార్డ్ మెంబర్ పిల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్సఫర్డ్ హైస్కూల్ ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**జి.కొండూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక ఆక్సఫర్డ్ హైస్కూల్లో గురు వారం బాలల దినోత్సవ వేడుక లు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జి.కొండూరు ఎంపీడీవో బి.వి.రామకృష్ణారావు నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాల డైరెక్టర్ కొల్లి నాగేశ్వరరావు తో కలిసి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం కొల్లి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సదస్సు లో ఎంపీడీవో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భావి భారత పౌరులైన విద్యార్థులు దేశానికి ఉపకరించేలా ఉత్తమ పౌరులుగా రూపు దిద్దుకోవాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీ లలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశా రు.ఈ కార్య క్రమంలో వుయ్యారు నరశింహారావు,టి ఎన్ టి యు సి నాయకులు బూరుసు శివ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీ క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..



**గుడ్లవల్లేరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** వీ క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశం మొట్ట మొదట ప్రధాని జవాహర్ లాల్ నెహ్రు పుట్టినరోజు సందర్భంగా జరుపుకునే బాలల దినోత్సవ వేడుకలు ఎంఈఓలు జి.జగన్ మోహన్ రావు, జి.గోపాలరావు సహకారం తో విజయవంతం గా జరిగాయి.మొదట ఎంఈఓ లు అంగలూరు స్కూల్ ఉపాధ్యాయులు..వీ క్యూబ్ ఫౌండర్ పామర్తి వీర రాఘవులుకు వీ క్యూబ్ ప్రతినిధులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్య అతిథి డివైఇఓ పద్మారాణి తమ విలువైన ప్రసంగం ఇచ్చారు. తరవాత వీ క్యూబ్ ఫౌండర్ వీర రాఘవులు గారు, స్టాలిన్ మాస్టర్, కేశన మహేష్ తమ అమూల్యమైన అనుభవాలని, వీ క్యూబ్ ఫౌండేషన్ సేవలని విద్యార్థులతో పంచుకున్నారు. ఇక గుడ్లవల్లేరు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల్లో ఎస్సెస్మెంట్ పరీక్షల్లో ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం జరిగింది. అలాగే రెండురోజుల పాటు జరిగిన ఆటల పోటీల్లోని విజేతలకు బహుమతులు ప్రధానం జరిగింది. తదుపరి మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులని సత్కరించి, సన్మానించుకుని మొమెంటోలు అందించడం జరిగింది. అన్నిటికంటే ముఖ్యంగా వీ క్యూబ్ ఫౌండేషన్ ఫౌండర్ వీర రాఘవులు ని పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. వీ క్యూబ్ సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ అధినేత.. వీ క్యూబ్ ఫౌండేషన్ మరో ఫౌండర్ మోదుగుమూడి అంకాలరావు కి పాఠశాల బృందం ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమం ఘనంగా జరగడం కోసం కృషి చేసిన వీ క్యూబ్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలిపారు.చివరిగా వీ క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులు, స్టాఫ్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రుచికరమైన వెజ్, నాన్ వెజ్ భోజనం అందించడం జరిగింది. వీ క్యూబ్ ప్రతినిధులు దగ్గరుండి భోజన ఏర్పాట్లు చూసుకున్నారు. విజయవంతంగా ముగిసిన ఈ కార్యక్రమంలో అతిథులు గ్రామసర్పంచ్ రవికుమార్, ఉప సర్పంచ్ సురేష్, గ్రామ పెద్దలు శేషుబాబు గారు..ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, వీ క్యూబ్ ఫౌండేషన్ ప్రతినిధులు ఉత్సాహం గా పాల్గొన్నారు.

# 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు





**ఏలూరు జిల్లా/చాట్రాయి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని ఉపయోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఏలూరు జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం చాట్రాయి మండలం, చనుబండ శాఖా గ్రంథాలయంలో 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి, జాతీయ బాలల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళు లు అర్పించారు. ఈరోజు నుండి వారం రోజుల పాటు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని లైబ్రేరియన్ శ్రీకాంత్ తెలిపారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను పలువురు వక్తలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చీదిరాల మారేశ్వరరావు, చింతగుంట్ల వెంకటేశ్వర రావు, వెల్ఫేర్ అసిస్టెంట్ చారీ, మోదుగు రవికుమార్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ని వీక్షించేందుకు వెళ్ళిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



**మైలవరం, నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకి రెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెం దిన విద్యార్థులు 100 మందికి పైగా రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలను వీక్షించేందుకు వెళ్లిన ట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఇల్ల రవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత సమావేశాల నుంచి డిగ్రీ విద్యార్థిని విద్యార్థు లకు ఈ అవకాశం కల్పించింద ని ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలను వీక్షించేందుకు గురువారం ఉద యం 9 గంటలకు కళాశాల నుంచి విద్యార్థిని విద్యార్థులు బయలుదేరి వెళ్లినట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు సభ నిర్వహణ విధానం, సభ్యులు అడిగే ప్రశ్నలు వాటి కి మంత్రులు ఇచ్చే సమాధానం చూడగలిగారన్నారు.వారిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో విద్యార్థులు కూడా ఎమ్మెల్యే లుగా ఎమ్మెల్సీ లుగా వెళ్లడానికి తోడ్పడుతుందన్నారు.రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు వీక్షించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించడం పట్ల పట్ల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి హర్షం వ్యక్తంచేశారు.కళాశాల విద్యా కమీషనర్ కి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ పురం శెట్టి రంగారావు,అధ్యాపకులు ఎం.శ్రీనివాస రావు, డాక్టర్ కరిముల్లా, బి.సు భాషిని తదితర సిబ్బంది విద్యార్థులను అసెంబ్లీ కి తీసుకు వెళ్లడం జరిగిందని వెల్లడించారు.

# అస్తవ్యస్తంగా డ్రైనేజీ తీశారు

● పాస్టర్ జైపాల్ ఆరోపణ







**విస్సన్నపేట,నవంబర్ 14 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలోని బిసి కాలనీలో అస్తవ్యస్తంగా గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో డ్రైనేజీ తీశారని పాస్టర్ జయ-పాల్ ఆరోపించారు. సిమెంటు సప్త పగలగొట్టి దాని స్థానంలో తూర వేయడం జరిగిందని పడమర వైపు రహదారి చివరి దక్షిణం రోడ్డు వరకు డ్రైనేజీ సక్రమంగా తీయలేదని వర్షం పడితే నీరు పోయే పరిస్థితి లేదని మీడియాకు చెప్పడంతో ఇన్చార్జిఓపిఆర్డి (ఈవో) హరికృష్ణ ను వివరణ అడగగా సుదీర్ఘకాలంగా డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు నిలిచి ఉంటుందని ప్రభుత్వ భూమిని అనుసంధానం చేస్తూ ప్రైవేటు లేఔట్ లో ఉన్న రహదారిని కలుపుతూ డ్రైనేజీ తీయడం జరిగిందన్నారు.

# నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ హాస్పటల్లో ఘనంగా బాలల దినోత్సవం





**ఏలూరు జిల్లా నూజివీడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** నూజివీడు గిఫర్డ్ మెమోరియల్ హాస్పటల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాస్పటల్లో చిన్నారులకు అన్ని వైద్య పరీక్షలను ఉచితంగా చేసి అవసరమైన మందులు అందించినట్లు హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ పెదపూడి ప్రసంగి తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు వివిధ పోటీలు నిర్వహించి, బహుమతులు అందించినట్లు తెలిపారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు యనమదల సుధీర్ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి 16 సంవత్సరాల పిల్లల వరకు ఫోటోథెరపీ, వార్మర్స్, బబుల్ సీపాప్ లతో పాటు అత్యాధునికమైన ఐసియు, చిన్నపిల్లల వెంటిలేటర్, ఇంక్యుబేటర్ సదుపాయాలు ఆస్పత్రిలో ఉన్నట్లు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారు 60 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి ముఖ్య వైద్యాధికారి యేకుల ప్రవీణ్ కుమార్, ఇతర వైద్యులు చిన్నం దీప్తి, అవినాష్, లిల్లీ, రామారావు, లక్ష్మీ ప్రియాంక, ఏంజలీన్, ప్రీతి, ఇవాంజలిన్, అసిస్టెంట్ ఎడ్విన్ పాల్, నర్సింగ్ కళాశాల సూపరిండెంట్ ఎవాంజెలిన్ రావ్, ఐ కేర్ మేనేజర్ జీ దత్తం, అసోసియేట్ పిఆర్ఓ దేవరపల్లి జాషువా తదితరులు పాల్గొన్నారు.



బాలల దినోత్సవం సందర్భంగా సెంట్రల్ నియోజకవర్గం 58వ డివిజన్ లోని వివేకానందా స్కూల్లో ఆటల పోటీలో గెలుపొందిన ఎలిమెంటరీ విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు నోట్ బుక్స్ అందచేస్తున్న డొక్కా సీతమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు, జనసేన వీర మహిళ విజయ కుమారి

**-విజయవాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :**

# యుపిపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షల కొరకు బిసి విద్యార్థులకు ఉచిత కోచింగ్

● బిసి విద్యార్థులకు ప్రత్యేకమైన ఏపి స్టేట్ స్టడీ సర్కిల్ ఏర్పాటు

● అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

● బి.సీ.సంక్షేమ శాఖ డైరెక్టర్ డా. ఏ. మల్లిఖార్జున



**విజయవాడ, నవంబర్ 14 (వార్తాప్రభ) :** యుపిపిఎస్సి సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ మరియు మెయిన్స్ పరీక్షల కొరకు అర్హత గల బిసి విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు బిసి సంక్షేమ శాఖ సంచాలకులు డా. ఏ. మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం విద్యార్థులకు ప్రత్యేకమైన ఏపి స్టడీ సర్కిల్ బిసి భవన్ గొల్లపూడి విజయవాడ నందు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపికైన 100 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. అభ్యర్థులను రిజర్వేషన్ ప్రకారం బిసి 66%, ఎస్సీ 20%, ఎస్టీ 14% ప్రకారంఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు శిక్షణ ప్రాంగణంలో ఉచిత బస, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ కమ్యూనిటీ లకు చెందిన సమర్థవంతమైన అర్హత కలిగిన విద్యార్థులు ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. దరఖాస్తులను జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి కార్యాలయం నందు సమర్పించాలి. దరఖాస్తుతో పాటు పుట్టిన తేదీ, 10వ తరగతి మార్కుల జాబితా, విద్యార్హత వివరాలు (డిగ్రీ వివరాలు) కమ్యూనిటీ (కుల ధ్రువీకరణ పత్రం) మొదలైన ధ్రువపత్రాల నకళ్ళు సమర్పించాలి. రెండు పాస్ పోర్టు ఫోటోలను దరఖాస్తుకు జత చేయాలి. స్క్రీనింగ్ టెస్ట్ ఈనెల 27వ తేదీన నిర్వహించబడుతుందన్నారు. ఉచిత కోచింగ్ ప్రారంభ తేదీతో పాటు స్క్రీనింగ్ టెస్ట్ యొక్క వేదిక మరియు సమయాలు తదుపరి తేదీలలో తెలియజేయబడతాయన్నారు. సివిల్ సర్వీసు ఎగ్జామినేషన్ రంగంలో ఎంపిక చేసిన ప్రముఖ కోచింగ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఉచిత శిక్షణ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సదవకాశాన్ని అర్హత గల బిసి, ఎస్సి, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రయోజనం పొందాలని డా. ఏ. మల్లిఖార్జున, సంచాలకులు, బిసి సంక్షేమ శాఖ, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు ఒక ప్రకటనలో కోరారు.

## నాణ్యత ప్రమాణాలు పాటిద్దాం!!

- క్వాలిటీ కోల్ ఉత్పత్తికి కృషి చేద్దాం
- క్లైంట్స్ నమ్మకాన్ని రెట్టింపు చేద్దాం
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**క్వాలిటీ కోల్ ఉత్పత్తికి సింగరేణి కార్మికులు, అధికారులు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేశారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు గురువారం సింగరేణి రామగుండం రీజియన్ వన్ పరిధిలో బొగ్గు నాణ్యత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జీఎం కార్యాలయంలో నాణ్యత జెండాను ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఎగురవేశారు. అనంతరం నాణ్యత ప్రమాణాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ.... దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా పేరున్న సింగరేణి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేస్తోంది అని సింగరేణి పరిధిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును దాదాపు 16 రాష్ట్రాల్లోని విద్యుత్, సిమెంట్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు అందజేస్తున్నామని తెలిపారు. క్లైంట్స్ నమ్మకాన్ని రెట్టింపు చేద్దాం అని సూచించారు. కార్యక్రమంలో ఎస్.ఓ.టు. జీఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్, ఏజెంట్, డీజీఎం క్వాలిటీ, ఎన్విరాన్మెంట్ అధికారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి..**





**ఎల్బీనగర్/నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తలకొండవల్లి మండలం రాంపూర్ గ్రామంలోగల చెరువులో ఎమ్మెల్యే చేపలు విడుదల చేశారు. చెరువులో నాసిరకం చేప పిల్లలను వదిలితే సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. అనంతరం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని,దళారులను సంప్రదించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కర్మాన్‌ఘట్ ఆంజనేయస్వామి దర్శనానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..



**ఎల్బీనగర్/నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని గురువారం తన కార్యాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రముఖ దేవాలయం కర్మన్‌ఘట్ ప్రసన్న ఆంజనేయ స్వామిని దర్శించుకొవాలని ఆలయ ఈవో లావణ్య ఆధ్వర్యంలో వేద పండితులు ఆహ్వాన పత్రికను అందించారు. ఎమ్మెల్యే తప్పకుండా స్వామివారిని దర్శించుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయం మాజీ ధర్మకర్త మధుసాగర్,వేద పండితులు చంద్రకాంత్ శర్మ, ముత్యాల శర్మ పాల్గొన్నారు.

## బాషపల్లి రమేష్ చారిని వరించిన విశ్వకర్మ లీడర్ అవార్డ్

**జవహర్ నగర్, నవంబర్, 14:(వార్తా ప్రభ)** న్యూఢిల్లీ లోని అంబేద్కర్ భవన్ లో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో



నిర్వహించిన విశ్వకర్మ లీడర్ అవార్డ్స్ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారికి విశ్వకర్మ లీడర్ అవార్డును తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వ్యవస్థాపకులు నీలందుల పుష్పగిరి, తెలంగాణ ఎంపీలు మల్లురవి, ఈటల రాజేందర్, సెంట్రల్ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేషా చారి , తెలంగాణ మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారిల చేతులమీదుగా అందుకున్నారు.

## రేపు అక్షర దిగ్గజం రామోజీ రావు సంస్మరణ సభ

**కూకట్ పల్లి,నవంబర్14 (వార్తాప్రభ):**తెలుగు జర్నలిజం కీర్తి శిఖరం రామోజీ రావు గారి సంస్మరణ సభ నిర్వహించబడునని ప్రజా ఆలోచన వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల గోపాల రావు తెలియజేశారు.ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యాన శనివారం సాయంత్రం ఐదు గంటలకు కూకట్ పల్లిలోని వెల్ఫేర్ అసోసియేషన్ (క్లబ్ హౌస్) వివేకానంద నగర్ లో నిర్వహించ బడును.తెలుగు పత్రికా రంగంలో విశేష సేవలు అందించిన రామోజీ రావు జయంతి సందర్భంగా నిర్వహించే సంస్మరణ సభ కార్యక్రమానికి వివిధ రంగాలలోని ప్రముఖులు హరవుతారు. విజ్ఞులు, మేధావులు హాజరు కావాలని ఆయన కోరారు. మిగిలిన వివరాలకు ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షుడు విద్య వెంకట్ (9391618181) ను సంప్రదించాలని కోరారు.

## టార్గెట్ నైపుణ్యవంతులు.... @ప్రభుత్వ డిగ్రీ కాలేజ్!!

- ప్రతిభావంతులను తయారు చేయడం కళాశాల లక్ష్యం
- విద్యార్థుల భవిష్యత్తును అత్యున్నతంగా తీర్చిదిద్దడానికి డిఫరెంట్ మెథడ్స్
- క్యాంపస్ జాబ్ మేళా విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జై కిషన్ ఓజ





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రతిభావంతులను తయారు చేయడం కళాశాల లక్ష్యం అని అన్నారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.జై కిషన్ ఓజ. ఈ మేరకు గురువారం కళాశాలలో ఆదిత్య అనగా మల్టీస్టేట్ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (మహారాష్ట్ర నాగపూర్) అసిస్టెంట్ జోనల్ మేనేజర్ రాజేష్ కేదారి, స్థానిక బ్రాంచ్ మేనేజర్ వివేక్ కాకుడే సహకారంతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ..... విద్యార్థుల భవిష్యత్తును అత్యున్నతంగా తీర్చిదిద్దడానికి డిఫరెంట్ మెథడ్స్ ఫాలో అవుతూ విద్యార్థుల కమ్యూనికేషన్స్ స్కిల్స్, జాబ్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్ మెరుగుపరుస్తున్నామని తెలిపారు. క్యాంపస్ జాబ్ మేళా విద్యార్థులకు ఫైనల్ ఎగ్జామ్స్ లాంటిది అని అన్నారు. సదవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు చక్కగా వినియోగించుకుని భవిష్యత్తును బంగారు మయంగా తీర్చిదిద్దుకోవాలి అని తెలిపారు. గ్రేట్ అపార్చునిటీ ఇస్తున్న సంస్థ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సాంబశివరావు, టీ.ఎస్.కే.సి. కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు, ఫుల్ టైం మెంటర్ పి.ఉషారాణి, కంపెనీ ప్రతినిధులు అమిత్ దేశ్పాండే, అభిషేక్ కులకర్ణి, సోహైల్ సయ్యద్, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది, అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## "కెరియర్"పై ఫోకస్ ఇంపార్టెంట్!!

- స్కిల్స్, హార్డ్ వర్కుతో జాబ్ అపార్చునిటీ ఈజీ
- ఇంటర్వ్యూ అంటే భయం వదిలి ఇంట్రెస్ట్ పెట్టండి
- గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టి.సి.కే.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు





**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**"కెరియర్"పై ఫోకస్ ఇంపార్టెంట్ అని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల టి.సి.కే.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ జి.సుబ్బారావు. ఈ మేరకు గురువారం కళాశాలలో జరిగిన జాబ్ మేళా సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు కోఆర్డినేటర్ సుబ్బారావు. స్కిల్స్, హార్డ్ వర్కుతో జాబ్ అపార్చునిటీ ఈజీ అని తెలిపారు. ఇంటర్వ్యూ అంటే భయం వదిలి ఇంట్రెస్ట్ పెట్టండి అని అన్నారు. తద్వారా ఇంటర్వ్యూ సక్సెస్ అయి జాబ్ పొందండి అని తెలిపారు. జాబ్ కోసం కంపెనీల వద్దకు వెళ్లకుండా కంపెనీలు జాబ్ అవకాశం ఇవ్వడం కోసం చదువుకుంటున్న కళాశాలకు వచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించడం ప్రశంసనీయమని అన్నారు. ప్రతి విద్యార్థి ఒకేసారి ఎదగడం కోసం ప్రయత్నం చేయకుండా, స్టెప్ బై స్టెప్ ఎదగడానికి విశ్వ ప్రయత్నం చేయాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం చదువు అనంతరం ఉద్యోగ అవకాశం పొందడానికి చేసే ప్రయత్నాల సంఘటనలను తన గొంతు ద్వారా పాటతో విద్యార్థులను మెప్పించడమే కాకుండా కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, కంపెనీ ప్రతినిధులను సైతం మెప్పించి వారి చప్పట్ల శబ్దంలో తన ప్రసంగాన్ని ముగించడం కొస మెరుపు.

## "అనురాగ్" లో ఉల్లాసంగా "బాలల దినోత్సవ" వేడుకలు







**హైదరాబాద్, నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** కాప్రా, యెల్లారెడ్డి గూడ యందు కల "అనురాగ్" ప్రత్యేక అవసరాల పాఠశాల నందు బాలల దినోత్సవము ఎంతో ఘనంగా జరిగినది. ఈ సందర్భముగా పిల్లలకి ఇన్డోర్ గేమ్స్, ఔట్డోర్ గేమ్స్ మరియు డ్రాయింగ్ విభాగాలలో ఉదయము 10.30 ని.లకి పాఠశాల ఆవరణలో మరియు ఎంపైర్ ఎంపైర్ లయన్స్ ది క్రికెట్ , ఫుట్ బాల్ టర్ఫ్ నందు ఉదయం 11.30 గం. నుండి 12.30 గం.ల వరకు జరిగినవి. విద్యార్థి, విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా ఇన్డోర్ గేమ్స్ అయిన థ్రెడ్డింగ్ బీడ్స్, బౌలింగ్ గేమ్ మరియు డ్రాయింగ్ లలో పాల్గొన్నారు. మరియు అవుట్ డోర్ గేమ్స్ అయినటువంటి త్రోయింగ్ బాల్, టెన్నికాయిట్ మరియు క్రికెట్ తదితర పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. కేర్ గ్రూప్ విద్యార్థి అయిన శివ రామ కృష్ణ తన కాళీ వేళ్ళతో వేసిన డ్రాయింగ్ అందరిని ఆకట్టుకున్నది. డా. రామ్ విద్యార్థిని విద్యార్థులందరికీ ప్రోత్సాహక బహుమతులతో పాటు చాకోలెట్స్ మరియు కూల్ డ్రింక్స్ లను పంచిపెట్టారు.

## నిర్మల్ నగర్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**కాంగ్రెస్ ఎస్ సి సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ**

**కాప్రా నవంబర్,14:(వార్తా ప్రభ)** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని కాంగ్రెస్ పార్టీ ఎస్ సీ సెల్ గ్రేటర్ కన్వీనర్ తోటకూర శ్రీకాంత్ అన్నారు. నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాప్రా డివిజన్ పరిధిలోని నిర్మల్ నగర్ ప్రాథమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1889 నవంబర్ 14న భారత మాజీ ప్రధాని చాచా నెహ్రూ జన్మదిన సందర్భంగా ప్రతి ఏటా బాలల దినోత్సవం నిర్వహిస్తున్న విషయం విధితమేనని ఆయన అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని సూచించారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్న నేటి బాలలే రేపటి జాతి రత్నాలని ఆయన వ్యాఖ్యానించారు. బాలల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పనిచేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గురుకుల విద్యార్థులకు డైట్ చార్జీలను ప్రభుత్వం పెంచిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్ లర్లను నియమించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పేద ప్రజలకు విద్య ఫలాలను అందించేందుకు రాష్ట్రంలో విద్యా కమిషన్ను ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కమలాకర్, జీవన్ కుమార్, కె.రాజు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ
# హైదరాబాద్

## నేడు డయల్ యువర్ డీఎం!!

**ఫోన్ ద్వారా సలహాలు, సూచనలు తెలియజేయండి**
**గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం**




**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**ఫోన్ ద్వారా సలహాలు, సూచనలు తెలియజేయండి అని ప్రయాణికులను విజ్ఞప్తి చేశారు గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.నాగభూషణం. నవంబర్ 15వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు డిఎం. డిపో పరిధిలోని గోదావరిఖని పట్టణ, వివిధ గ్రామాల ప్రయాణికులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, విలువైన సలహాలు సూచనలు ఈ ఫోన్ నెంబర్ 9959225922కు ఫోను చేసి మాట్లాడగలరని డిపో మేనేజర్ కోరారు.

## పేదలకు అభయహస్తం ముఖ్య మంత్రి సహాయ నిధి

- శాసనసభ్యులు ఆరికపూడి గాంధీ

**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):**మాదాపూర్ డివిజన్



పరిధిలోని ఆదిత్య నగర్ కి చెందిన లియాకత్ అలీ కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 60,000/- అరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కును కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి బాధిత కుటుంబానికి అందచేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అనిప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పీఏసీ చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని,అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలక,అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని..పీఏసీ చైర్మన్ గాంధీ ఈ సందర్భంగా తెలియచేశారు.పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్నామని తెలిపారు.గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని,మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్ గిరి అభివృద్దే లక్ష్యం -ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి:నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** ఎన్నికల



సమయంలో మల్కాజ్ గిరి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే తమ లక్ష్యమని మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడా లో 17 లక్షల రూపాయల వ్యయంతో రూపొందించిన సిసి రోడ్డు నిర్మాణం పనులను ఆయన స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్ గిరి నియోజకవర్గ అభివృద్ధి పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా చేసి చూపిస్తానన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్, జిహెచ్ఎంసి ఏఈ దివ్య జ్యోతి మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి డిపోలో "నేడు" డయల్ యువర్ డిఎం కార్యక్రమం...



**కూకట్ పల్లి,నవంబర్ 14(వార్తాప్రభ):**కూకట్ పల్లి పరిధిలోని ప్రయాణికులకు తేదీ 15/11/2024 శుక్రవారం రోజున డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహించబడునని కూకట్ పల్లి ఆర్టీసీ డిపో సిబ్బంది ఓ ప్రకటనలో తెలియజేశారు.కూకట్ పల్లి డిపో డి.యం. డి. హరి ఫోన్ నెంబర్ 9959226151 కు ఫోన్ చేసి మీ యొక్క సమస్యలు మరియు సలహాలకు సమయం 3 గంటల నుండి 4 గంటల వరకు ఫోన్ ద్వారా సంప్రదించగలరనీ వారు తెలియజేశారు.

# ఎడిటోరియల్

## పోరాటమే దిక్కయినప్పుడు.. జగన్ చేస్తున్నదేంటి..!

పోరాటమే దిక్కయినప్పుడు పిల్లి కూడా.. పంజా విసురుతుంది! అలాంటిది.. బలమైన కేడర్, అంతకు మించిన నిశ్చయ ఓటు బ్యాంకు ఉన్న వైసీపీ ఇప్పుడు ఏం చేస్తోంది? ఏం చేయాలి? అనేది చర్చకు వస్తోంది. నిజానికి జగన్‌పై ఈగ వాలనివ్వని వ్యక్తులు ఉన్నారని చాలా మందికి తెలుసు. మేధావులు కూ డా ఉన్నారు. ఆయన ఏం చేసినా.. అందులో మంచిని వెతికి పట్టుకుని చెడును కడిగేందుకు ప్రయత్ని స్తున్నవారు కూడా ఉన్నారు.వీరితోపాటు సొంత మీడియా.. దీనికి అనుబంధంగా అనుకూల మీడియా కూడా ఉన్నాయి. జగన్‌కు తక్కు వో ఎక్కువో సపోర్టు చేస్తున్న మీడియా అయితే ఉంది. వీరంతా.. కూడా జగన్‌కు అనుకూలంగా వ్యవహ రించిన వారే. 11 మంది ఎమ్మెల్యేలు గెలిచినప్పుడు సంఖ్యా బలాన్ని పక్కన పెట్టి మా నేతకు 40 శాతం మంది ఓటర్లు అండగా ఉన్నారంటూ కవర్ చేశారు. జగన్ ఓడిపోయినా.. -ప్రజల మనసు గెలిచి ఓడారం టూ%-% కొత్త అర్థాలు వెతికారు.ఇక, ఆస్తుల వివాదంలో షర్మిల కన్నీరు పెట్టుకున్నప్పుడు.. జగన్ ఎంతో చేసినా.. ఆయనను రోడ్డుకు ఈడ్చారంటూ ఈ అనుకూల మీడియా, ఈ అనుకూల వ్యక్తులు తీవ్రస్థాయిలో విజృంభించారు. ఇదంతా నిన్న మొన్నటి విషయమే. ఇంత వరకు బాగానే ఉంది. అయితే.. ఇప్పుడు ఇదే అనుకూల మీడియా, ఇవే అనుకూల శక్తులు జగన్‌ను కడిగి పారేస్తున్నాయి. ఇది మంచిది కాదు జగన్! అని బిగ్గరగానే చెబుతున్నా యి. దీనికి కారణం జగన్ అసెంబ్లీకి వెళ్లనని భీష్మించడమే!!నిజానికి ఇక్కడ ఎంత సమర్థించాలని చూసినా సమర్థించలేని ప్రజాస్వామ్యం.. కాళ్లు కట్టేస్తోంది.. నోళ్లు కుట్టేస్తోంది. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు ఖచ్చితంగా సభకు వెళ్లితీరాలని ఇతర పక్షాలు కాదు.. అనుకూల మీడియాలోనే కాకుల్లా పొడిచే.. సూటి పోటి మాటలతో జగన్‌కు గట్టిగానే హితవు పలుకుతున్నా రు. %-%పోరాటమే దిక్కయినప్పుడు.. తాడే పేడో తేల్చుకునేందుకు అసెంబ్లీనే అసలైన వేదిక%--% అంటూ నూరి పోస్తున్నాయి. అయినా.. జగన్ వినిపించుకోకపోతే.. రేపు ఈ మీడియాకూడా కాడి పడేస్తుంది.ఎందుకంటే.. ఎవరికైనా ప్రజా మద్దతే అవసరం కదా! దానిని జగన్ పోగొట్టుకోవాలని అనుకుంటే.. ఎంత అనుకూల మీడియా అయినా.. ప్రజల మద్దతు అవసరం లేదని అనుకోదు. అందుకే.. పోరాటమే దిక్కయినప్పుడు జగన్ సభకు వెళ్లితీరాల్సిందేనని అన్ని మీడియాలూ చెబుతున్న మాట. ఇది ప్రజా వాణి. ఇప్పటికైనా జగన్ తన తీరు మార్చుకుంటే మేలు ఖాయం!!

## గ్రామ స్వరాజ్యం దిశగా ప్రణాళికలు తయారు చేయాలి

● ఏపిఎఫ్ఐ ఆర్డిఎస్ ఏపిఆర్ రాష్ట్ర పరిశీలకులు ఎ.రమేష్



**కలువాయి నవంబరు 14 (వార్తాప్రభ)** గాంధీజీ గ్రామ స్వరాజ్యం దిశగా అధికారులు అభివృద్ధి ప్రణాళిక లు రూపొందించాలని ఏపిఎఫ్ ఐఆర్డిఎస్ఏపిఆర్ ఎ.రమేష్ తెలిపారు.కలువాయి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన జీపిడిపి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల శిక్షణ కార్యాక్రమంలో ఆయన పాల్గొని మాట్లాతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో గ్రామ మండల అధికారులకు జీపిడిపి శిక్షణ ద్వారా నిధులు సద్వినియోగం ప్రాధ్యాన్యత క్రమం వనరుల కల్పన వంటి అంశ్యాల లో గ్రామంలోని అందరు లైన్ డిపార్టుమెంటుఅధికారులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం చేయాలని చెప్పారు.ఈ ప్రణాళికల రూపకల్పనలో భాగస్వామ్యంచేయడం ద్వారా నిధులు వినియోగంలో భాగస్వామ్యం పెరుగుతుందన్నారు.2024-25 సంవత్సరంకు సంబందించి ప్రణాళికల్లో పక్కాగా అన్ని శాఖల నిధులు సమకూర్చు కొన్ని అత్యవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.గ్రామసభ బాలసభ మహిళలతో సభ నిర్వహించి సమగ్ర మైన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.ఈ శిక్షణ అంశాలు ను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని ప్రణాళికలురూపకల్పన చేస్తే గ్రామ స్వరాజ్యం సాదించవచ్చునని వివరించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ నరసింహరావు ఈఓపిఆర్డి రమేష్ పంచాయతీ సెక్రటరీలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పంచాయతీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట





**సంగం,నవంబర్ 14 (వార్తప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలం అమరపనాయుడు కండ్రిక గ్రామంలో ల్యాంకో ఫౌండేషన్ ఆద్వర్యం లో లగడపాటి రామ లక్ష్మమ్మ శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ను వైభవంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక హెూమాలు నిర్వహించి, అనంతరం స్వామి వారి విగ్రహం వద్ద అర్చకుల వేదమంత్రాల తో పూజలను అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాణా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలారా !మధుమేహంపై దృష్టి సారించండి

● సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టీ సేవా కుమార్ పిలుపు




**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆరోగ్య ,ఆర్థికపరంగా అత్యంత ప్రభావం చూపుతున్న మధుమేహం నిరోధముకు ప్రజలందరూ దృష్టి సారించాలని ఎస్. హెచ్. ఓ .హైపర్ టెన్షన్ అండ్ డయాబెటిక్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ టి .సేవ కుమార్ పిలుపునిచ్చారు. నవంబర్ 14వ తేదీ ప్రపంచ మధుమేహ నిరోధక దినం సందర్భంగా ఎస్ .హెచ్. ఓ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా... "మధుమేహం - లక్షణాలు- నిర్ధారణ పరీక్షలు - చికిత్స విధానాలు ు నిరోధక ముందు జాగ్రత్తలు "అనే అంశంపై నిర్వహించిన శాస్త్రీయ అవగాహన సభలో డాక్టర్ టి. సేవకుమార్ ముఖ్య వక్తగా పాల్గొని ప్రసంగించారు. సభకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ టీ .ధనుంజయ రెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ సేవకుమార్ ప్రసంగాన్ని కొనసాగిస్తూ శారీరక వ్యాయామం లేకపోవడం, ఆహారంలోని కల్తీలు ,నేటి ఆహారపు అలవాట్లు ,జీవన సరళిలో వచ్చిన విప్లవాత్మక మార్పులు ,మానసిక ఒత్తిడి, ఆందోళనలు మధుమేహంకు కారణం అవుతున్నాయి అన్నారు. మధుమేహ బాధితులలో ఆకలి అధికంగా ఉండడం, బరువు తగ్గిపోవడం, తరచూ మూత్ర విసర్జన ,అధిక దాహం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. గ్లూకోస్ టోలరేన్సి టెస్ట్ లేదా హెచ్ బి ఏ 1సి రక్త పరీక్షల ద్వారా మధుమేహమును నిర్ధారించవచ్చునన్నారు. మధుమేహం చికిత్సలో వ్యాయామం ,ఆహారం, మందులు కీలక పాత్ర వహిస్తాయన్నారు. తొలిదశలో మధుమేహంను గుర్తించితే వ్యాయామం, ఆహారం ద్వారానే చాలాకాలం అదుపులో పెట్టుకోవచ్చు అన్నారు .తర్వాత కొందరికి నోటి ద్వారా వాడే మందులు, ఇంకొందరికి ఇన్సులిన్ అవసరం కావచ్చు అన్నారు. తగు జాగ్రత్తలతో మధుమేహం బాధితులు పూర్తి సాధారణ జీవితం పొందవచ్చునన్నారు. నిర్లక్ష్యం చేస్తే శరీరంలోని అన్ని అవయవాలు మధుమేహం బారిన పడతాయన్నారు. ముఖ్యంగా గుండె ,కిడ్నీలు, కళ్ళు, రక్తనాళాలు ,నాడులలో అసాధారణ మార్పులు చోటు చేసుకుంటాయన్నారు .ఈ అసాధారణ మార్పులకు సంపూర్ణ చికిత్స సాక్ష్యం కాదన్నారు. మధుమేహ నిరోధం మన చేతుల్లో, చేతుల్లోనే ఉందన్నారు .క్రమం తప్పకుండా వ్యాయామం, శారీరక శ్రమ, ఆహారపు అలవాట్లు , జీవన విధానంలో మార్పులు ,తీవ్ర మానసిక ఒత్తిడి ,ఆందోళనకు దూరంగా ఉండటం ద్వారా మధుమేహం బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చునన్నారు .ఒకసారి మధుమేహం వారిన పడితే ఆరోగ్య ,ఆర్థికపరంగా నష్టపోక తప్పదని డాక్టర్ టి.సేవ కుమార్ హెచ్చరించారు. సభాధ్యక్షులు టి .ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మధుమేహం నిరోధక దినం ప్రాధాన్యతను గుర్తించాలని, నిరోధక చర్యలపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లాచైతన్య ,ఎస్ .హెచ్ .ఓ మేనేజర్ పి .నిర్మల రాణి, పి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# రద్దీ కలిగిన రహదారులలో స్వీపింగ్ మిషన్లను ఉపయోగించాలి....

● మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డే రాజా



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగర పరిధిలోని ప్రధానమైన రహదారులలో పనిచేయుచున్న క్లీనింగ్ సిబ్బంది ప్రమాదాల బారిన పడుతున్నారని, ఈ రహదారుల్లో పారిశుధ్య కార్మికులతో కాకుండా స్వీపింగ్ మిషన్లతో పని చేయించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డే రాజా మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర ని కలిసి విజ్ఞప్తి చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బుడ్డే రాజా మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు ప్రధానమైన రహదారులలో పనిచేసేటప్పుడు తీసుకోవలసిన రక్షణ చర్యలను అధికారులు తీసుకోవటం లేదని అన్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగి పలువురు కార్మికులు మృత్యువాత చెందరిని అన్నారు. ముఖ్యంగా చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ అలాగే ఆర్ అండ్ బి రహదారులలో క్లీనింగ్ సిబ్బందితో కాకుండా స్వీపింగ్ మిషన్లను ఉపయోగించవలసిందిగా కోరారు. నగరంలో ఈ మధ్యకాలంలో విఐపి కార్యక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఈ కార్యక్రమాలలోపారిశుధ్య మెరుగుదల కోసం నగరంలోని వివిధ డివిజన్ల నుండి డిప్యుటేషన్ పై ప్రొటోకాల్ డ్యూటీలకు పారిశుధ్య కార్మికులను తీసుకువచ్చి పని చేయిస్తున్నారని, కార్మికులను తీసుకువచ్చిన తర్వాత వారిని పట్టించుకోవటం లేదన్నారు. అలాగే వారు తిరుగు ప్రయాణం కోసం కనీసం ప్రయాణ ఏర్పాట్లు కూడా చేయటం లేదని తెలిపారు.కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు జక్కి జేమ్స్, అధ్యక్షులు ఎస్.వి.ఎస్.చలం, కోశాధికారి తుపాకుల నాగేశ్వరావు, సహాయ కార్యదర్శి తుపాలకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో పాలక పక్షాలు నిర్లక్ష్యం

ఏ ఐ వై ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు
ఏ ఐ వై ఎఫ్ బాలల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం




**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బాలల దినోత్సవం పురస్కరించుకొని విజయవాడ హనుమాన్ పేటలోని దాసరి భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ - బాలల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు జరిపారు.. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి కేక్ కటింగ్ నిర్వహించి చిన్నారులకు పుస్తకాలు, పెన్,పెన్సిల్, స్కేల్ ,లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఎఐ వైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి జి.ఈశ్వరయ్య, ఎ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 70 వసంటాలవుతున్నా బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడం లో బాల్య వివాహాలు అరికట్టడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందని తెలియజేశారు.విద్యాహక్కు చట్టం వచ్చినా ఉచిత నిర్బంద విద్య ఆచరణలో లేదని అన్నారు,మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14ను బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. బాలల దినోత్సవం జరుపుకోవడమే ప్రధాన లక్ష్యం బాలల పై భారతీయ పౌరులందరికీ శుభాకాంక్షలు తెలపడమే తప్ప రేపటి భావి భారత పౌరులకు స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం, బాల్య వివాహాల నివారణ పై అవగాహన కల్పించడం.లో విఫలం చెందుతున్నారని మహిళలు ముఖ్యంగా చిన్నారులపై అఘాయిత్యాలు అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని ప్రజల్లోకి చైతన్యం తీసుకురావలసినటువంటి బాధ్యత అందరి మీద ఉందని ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలం చెందుతుందని అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరు మీద ఒకరు దుమ్ము ఎత్తిపోసుకోవడమే తప్ప ప్రజలకు కావలసినటువంటి వాటి గురించి మాట్లాడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి బాలలే రేపటి దేశ పౌరులు భావి భారత నిర్మాతలు అని పెద్దలు చెప్పిన మాటలు గమనంలోకి తీసుకొని పాలక పక్షాలు చిన్నారుల భవిష్యత్తుకు పెద్దపీట వేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల భార్గవ్ ,లంక గోవిందరాజులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కారేపు కార్తీక్, మమతా, సరోజినీ, లతోపాటు చిన్నారులు పాల్గొన్నారు .

# అశ్రునయనాల మధ్య రాంపిళ్ల నరసాయమ్మ అంతిమయాత్ర

నరసాయమ్మకు పలువురు ప్రముఖుల అశ్రు నివాళి





**విజయవాడ పశ్చిమ, నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బంధుమిత్రులు, అభిమానుల అశ్రు నయనాల మధ్య ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ అంతిమయాత్ర గురువారం జరిగింది. పాల ఫ్యాక్టరీ సమీపంలోని నరసాయమ్మ స్వగృహం వద్ద అంతిమయాత్రకు ముందు పలువురు ప్రముఖులు ఆమెకు అంజలి ఘటించారు. కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, బిజెపి నాయకులు భోగవల్లి శ్రీధర్, పోతిన బేసుకంటేశ్వరుడు, కార్పోరేటర్లు ఉమ్మడి చంటి , బోయి సత్యబాబు, శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం చైర్మన్ వంజరపు సూర్యారావు, నగరాల సంఘం నాయకులు నల్లాన సూర్యారావు, ఎన్వి రావు, తదితరులు నరసాయమ్మకు నివాళులు అర్పించారు. స్వాతంత్ర పోరాటంలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. నరసాయమ్మ అంతిమయాత్రలో ఆమె కుమారులు దుర్గాప్రసాద్ స్వామీజీ, రాంపిళ్ల జయప్రకాష్, గౌరీ శివశంకర్ తదితరులతోపాటుగా పెద్ద సంఖ్యలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

**నరసాయమ్మ మృతి పట్ల పలువురు ప్రముఖుల సంతాపం**

ప్రముఖ స్వాతంత్ర సమరయోధురాలు రాంపిళ్ల నరసాయమ్మ మృతి దేశానికి తీరని లోటని హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన స్వాతంత్ర సమరయోధుల వారసుల సంఘం జాతీయ కార్యదర్శి రాంపిళ్ల జయప్రకాష్ కు తమ సందేశాన్ని పంపించారు. స్వాతంత్ర సమరయోధుల కోసం నరసాయమ్మ పలు కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. నరసాయమ్మ మృతి స్వాతంత్ర సమరయోధుల సంఘమునకు తీరని లోటు అని స్వాతంత్ర సమరయోధుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి సత్యానంద యాజి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆమె ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## బాలల దినోత్సవ శుభాకాంక్షలు.....

● వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్






**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం ,ఆర్కే పబ్లిక్ స్కూల్ రోడ్డులోని బావిత్ స్పెషల్ నీడ్ చైల్డ్ డెవలప్మెంట్ సెంటర్ మానసిక ఎదుగుదల లేని చిన్నారులతో బాలల దినోత్సవం చేసుకోవడం ఒక గొప్ప అవకాశమని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ అన్నారు. ఆయన చేతులు మీదుగా చిన్నారులతో కేక్ కట్ చేసి, ఫాన్సీ డ్రెస్ వేసుకొచ్చిన చిన్నారులకు ప్రత్యేక బహుమతులు, ప్రతి చిన్నారికి ఒక బహుమతిని స్కూల్ ప్రిన్సిపల్ సునీత తో కలిసి పోతిన వెంకట మహేష్. అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్,పైలా పవన్ కుమార్, మరుపిల్ల చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో శ్రీశ్రీశ్రీ రవి శంకర్ గురూజీ





**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇంద్రకీలాద్రిపై గురువారం ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులుశ్రీ శ్రీ శ్రీ రవి శంకర్ గురూజీ శ్రీ అమ్మవారి దర్శనార్ధం ఆలయానికి వచ్చారు. ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వీరికి శ్రీ అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదార్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు. అనంతరం వీరు దేవస్థానం నందు రుద్ర పారాయణ చేస్తున్న వేద విద్యార్థులతో ముచ్చటించారు.

## ప్రధానమంత్రిగా నెహ్రూ సేవలు మరువలేము

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవం



**చేజర్ల నవంబర్ 14 (వార్తాప్రభ)** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెహ్రూ జయంతి (బాలల దినోత్సవం) ఘనంగా నిర్వహించడమైంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు సహకారం సహాయం మొదలైన మంచి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.యల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలని కోరారు. అలాగే పౌరశాస్త్ర అధ్యాపకులు బొజ్జా మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశానికి మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ అనేక సేవలు చేశారని ఆయనను ప్రశంసించారు.అలాగే ఇతర అధ్యాప కులు టి శ్రీధర్ సంధాని భాష సుబ్బారావు ప్రసాద్ సాలమ్మ కామాక్షమ్మ నాగ మల్లేశ్వరమ్మ అధ్యాపకులు మాట్లాడారు.కార్యక్రమానంతరం విద్యార్థినీ విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యల్లయ్య ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన నాగేశ్వరరెడ్డి

**రెడ్డిగూడెం నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి):** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సిఫార్సు లేఖల ద్వారా కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సత్వరమే వారి ఆరోగ్యం కుదురుపడాలని ముఖ్యమంత్రి పంపించిన చెక్కులను ముప్పిడి నాగేశ్వరరెడ్డి అంద చేశారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు పీ కిరణ్ కుమార్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# దుర్గా బ్యాంకు డిపాజిటర్లు అందరికీ పూర్తి న్యాయం చేయాలి

● దుర్గా కో ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లకు వడ్డీ సహా మొత్తం చెల్లించాలి ● ప్రభుత్వం, నగరంలోని ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకోవాలి ● సహకార శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, గత పాలకవర్గంల తప్పులే డిపాజిటర్లకు శాపంగా మారాయి ● డిపాజిటర్లకు అన్యాయం జరిగితే పోరాటం సాగిస్తాం ● సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు

**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ వన్ టౌన్ లోని దుర్గా కో ఆపరేటివ్ బ్యాంక్ లో డిపాజిట్ చేసిన ప్రతి ఒక్కరికీ వడ్డీతో సహా అసలు మొత్తం చెల్లించాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వన్ టౌన్ లెనిన్ భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుర్గా కో ఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ అధికారులు ప్రకటించడంతో వేలాది మంది డిపాజిట్ దారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. ఈ బ్యాంక్ లో రిక్షా కార్మికుడి నుంచి రిటైర్డ్ ఉద్యోగుల వరకు వేలాది మంది రూ.5 వేల నుంచి రూ. 10లక్షల ఇంకా ఎక్కువ మొత్తాల వరకు డిపాజిట్లు చేశారని తెలిపారు. ఇతర జాతీయ బ్యాంకులతో పోలిస్తే అధిక వడ్డీ వస్తుందని, రిటైర్మెంట్ తర్వాత తమకు ఆర్థిక భరోసా ఉంటుందని చాలామంది ఉద్యోగులు రూ.10లక్షల వరకు డిపాజిట్ చేశారని వివరించారు. కానీ గతంలో బ్యాంకు పాలకవర్గం తన ఇష్టానుసారం నిబంధనలకు విరుద్ధంగా వాస్తవ విలువ కన్నా భవనాలపై అధిక రుణాలు ఇవ్వడం, ఇచ్చిన రుణాలు తిరిగి వసూలు చేయకపోవడం వల్ల రెండేళ్లుగా బ్యాంకు కార్యకలాపాలు నిలిచిపోయాయని చెప్పారు. బ్యాంకులో అక్రమాలు జరుగయతున్నా సహకార శాఖ అధికారులు పట్టించుకోలేదన్నారు. గతంలో బ్యాంక్ పాలకవర్గలు చేసిన తప్పులు, సహకార శాఖ అధికారుల నిర్లక్ష్యం డిపాజిటర్లకు శాపంగా మారిందన్నారు. తమ పిల్లలకు పెళ్లి చేసేందుకు దాచుకున్న డబ్బులు చేతికి అందక చాలామంది మానసికంగా కుంగిపోయి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో డిపాజిటర్లతో కలిసి తాము ఆందోళన చేశామని, అప్పుడే అధికారులు, నగరంలోని ఎమ్మెల్యేలు, ఎంపీ జోక్యం చేసుకుని సమస్య పరిష్కారానికి చొరవ చూపి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇప్పటికైనా ఆర్బీఐ నియమించే లిక్విడేటర్, సహకార శాఖ అధికారులు కలిసి గత పాలకవర్గలు, బ్యాంకు ఉద్యోగుల ద్వారా అప్పులన్నీ వసూలు చేసి, అదేవిధంగా ఈ బ్యాంకు ఇతర బ్యాంకులలో చేసిన డిపాజిట్లను పూర్తిగా విత్ డ్రా చేసి డిపాజిటర్లకు పూర్తిగా వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇందుకు ప్రభుత్వం కూడా తగిన సహకారం అందించాలని, ఆ దిశగా ఎమ్మెల్యేలు, ఎంపీ కృషి చేయాలని కోరారు. ఏ ఒక్క డిపాజిట్ దారునికి



అన్యాయం జరిగినా సీపీఐ పోరాటానికి సిద్ధమవుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీపీఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ, తాడి పైడియ్య, కార్యవర్గ సభ్యులు కేవీ భాస్కర్ రావు, కొట్టు రమణారావు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో గణపతి హెూమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని



**కనిగిరి నవంబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురువారం గణపతి హెూమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) ఆదేశానుసారం దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట కార్తీక్ స్వామి వేదమంత్రాలతో గణపతి హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శనివారం ప్రారంభం కానున్న అన్నదాన కార్యక్రమాన్ని పురస్కరించుకొని గురువారం గణపతి హెూమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి వెంకటరాజ దంపతులు, రాచూరి సురేష్ దంపతులు, కావిటి వెంకటసుబ్బయ్య, ఓగూరి నరసింహ రావు, కంబాల రోశయ్య, నరసింగు సాంబశివరావు, మట్లే రాహుల్ యాదవ్, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి భక్తులకు కట్టుదిట్టమైన భద్రత..... నగర డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్

### ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గజ ఈతగాళ్ల పర్యవేక్షణ

**మచిలీపట్నం నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)**కార్తీక మాసం సందర్భంగా కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని నగర డి.ఎస్.పి అబ్దుల్ సుభాన్ అన్నారు. గురువారం డీఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర డి.ఎస్.పి మాట్లాడుతూ హిందువులు అతి పవిత్రంగా భావించే కార్తీక మాసం నవంబర్ రెండో తారీకు నుంచి డిసెంబర్ నెల మొదటి వారం వరకు మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు ,పుణ్యస్నానాలు నిర్వహిస్తారని, ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున సముద్రంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారని భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశామని డిఎస్పి అన్నారు. మచిలీపట్నం మంగినపూడి సమీపంలో కార్తీక మాసం సముద్ర స్థానాలను ఆచరించడానికి లక్ష మందికి పైగా భక్తులు వస్తారని, స్నానానికి వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, అధిక సంఖ్యలో వచ్చే వాహనాలకు ట్రాఫిక్ నియంత్రించడానికి ప్రత్యేకంగా పార్కింగ్



స్థలాలు ఏర్పాటు చేశామని అన్నారు. భక్తులు విలువైన వస్తువులు, సెల్ ఫోన్లు, ఇతర విలువైన వస్తువులు భద్రపరచడానికి, చిన్నపిల్లలు తప్పిపోకుండా జియో ప్యాకింగ్ కూడా చేపట్టామని అన్నారు.సముద్ర స్నానాలు ఆచరించే భక్తుల కోసం సముద్రంలో లోతు దృష్ట్యా రెండు అంచెల భద్రత ఏర్పాటు చేశామని ఆపై ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది గజ ఈతగాళ్లు పర్యవేక్షణ ఉంటుందని భక్తులందరు పోలీసు వారికి సహకరించి తమ పుణ్య స్నానాలు నిర్వహించాలని డి.ఎస్.పి కోరారు.

## అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా గణపతి హెూమం



**పామూరు నవంబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురువారం గణపతి హెూమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవస్థానం గౌరవ అధ్యక్షులు విశ్వనాధుని సత్యనారాయణ (మణికంఠ స్వామి) ఆదేశానుసారం దేవస్థానం ప్రధాన అర్చకులు చిమటా కార్తీక్ స్వామి వేదమంత్రాలతో దేవస్థాన చైర్మన్ గుత్తి వెంకట రాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతులు, రాచూరి సురేష్ ధర్మపత్ని భవ్య దంపతులు హెూమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకట రాజా మాట్లాడుతూ శనివారం నుండి అన్నదాన కార్యక్రమం ప్రారంభం అవుతుందని అందులో భాగంగా గురువారం గణపతి హెూమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఓగూరి నరసింహారావు, కంబాల రోశయ్య అయ్యప్ప స్వాములు హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సరస్వతి విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బైరెడ్డి, దారపనేని, మేడసాని, కాకొల్లు



**కనిగిరి నవంబర్ 14 వార్తా ప్రభ ప్రతినిధి** కాకొల్లు వారి పల్లె గ్రామంలోని జడ్పీ హైస్కూలు లో నూతనంగా సరస్వతి విగ్రహాన్ని గురువారం జాతీయ బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని సరస్వతి విగ్రహ ప్రతిష్టాప కర్త మేడసాని రమణయ్య సరస్వతీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేడసాని రమణయ్య ను హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల భాస్కర్, ఉపాధ్యాయులు, మేడసాని సుబ్బారావు, సిహెచ్ మాల్యాద్రి, సురేష్ తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, మాజీ సింగల్ విండో అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కాకొల్లు వెంకటరత్నం, మధువన్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ అధినేత కాకొల్లు నాగేశ్వరరావు, డాక్టర్ కాకొల్లు శ్రీనివాస రావు (USA) టీచర్ మేడసాని సుబ్బారావు, రిటైర్డ్ టీచర్ సంజీవరెడ్డి మాల కొండయ్య, పావులూరి లక్ష్మీనారాయణ, దుగ్గినేని వెంకట్, రాయవరపు కొండలరావు, తదితరులు మేడసాని రమణయ్య ను అభినందించారు.

## పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం



**చేజర్ల నవంబరు 14 (వార్తాప్రభ)** గ్రామపంచాయతీలో ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయితీ అభివృద్ధి -2024-2025 ప్రణాళికలకు సంబంది ,ంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు.అందులో భాగంగా ఎంపీపీ తూమాటి విజయ భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో ప్రణాళికా బద్ధమైన కార్యాచరణతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు.ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించుకోవాలని తెలిపారు.జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్) ప్రాముఖ్యత ఆవశ్యకతను వివరించారు.తదుపరి ఈఓపిఆర్డి బి.రామయ్య జిపిడిపిలో సర్పంచులు కార్యదర్శుల పాత్రను వివరించారు.సర్పంచులకు పంచాయితీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు జిపిడిపిపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎమ్మార్వో ఆర్.మస్తానయ్య ఎంపీడీవో విజయలలిత పుట్టుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## ప్రపంచం గురించిన సమగ్ర అవగాహన పొందడానికి పుస్తకం సోపానం

### ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ గౌరవ కార్యదర్శి ప్రొఫెషర్ ఎమ్ వి బసవేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రపంచం గురించి సమగ్రమైన అవగాహన పొందడానికి పుస్తకం సోపానంగా నిలుస్తుందని కృష్ణా యూనివర్శిటీ రెక్టార్, ఆంధ్రప్రదేశ్ అకాడమి ఆఫ్ సైన్సెస్ గౌరవ కార్యదర్శి ప్రొఫెసర్ ఎం.వి.బసవేశ్వరరావు అన్నారు. కొత్తపేటలోని కాకరపర్తి భావన్నారాయణ కళాశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వారి ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక అధ్యయనం వికాసాన్ని, విజ్ఞానాన్ని ఈ సమాజానికి అందిస్తుందన్నారు. మనిషిలో ఒత్తిడి తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని పెంచడానికి పుస్తకం దోహదం చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ పుస్తకాలను ఉత్తమ స్నేహితులుగా అభివర్ణించారు. కేబీఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తకాలు ఆలోచనాత్మక ధోరణి పెంచుతాయన్నారు. పుస్తకం తోడు లేని జీవితం వృథా అన్నారు. కాలేజీ లైబ్రరీలో ఏర్పాటుచేసిన క్యు ఆర్ కోడ్ విధానం ద్వారా పుస్తకాలు డౌన్లోడ్ చేసుకునే విధానాన్ని బసవేశ్వరరావు ప్రారంభించారు. ఎస్ కే పి వి హిందూ హైస్కూల్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణ రావు, గ్రంథాలయ విభాగాధిపతి వై శ్రీనివాసరాజు, తెలుగు అధ్యాపకులు డాక్టర్ జెవీ చలపతిరావు, గ్రంథాలయ సిబ్బంది వి విజయలక్ష్మి, డి నాగలక్ష్మి పాల్గొన్నారు.

## రూ.2.09 లక్షల సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



**ఇబ్రహీంపట్నం, నవంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి):-** సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,09,239 చెక్కును బాధితురాలు ఎస్.నాగమల్లేశ్వరికి టీడీపీ నాయకులు గురువారం అందజేశారు. కొండపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాసరావు మాట్లాడుతూ సీఎం సహాయ నిధి మంజూరులో ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ప్రత్యేకించి సీఎంఆర్ఎఫ్ అండ్ ఎల్ఓసీ కోసం వ్యక్తిగత సహాయకుడిని నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవాడ సంప్రదాయ పాఠశాల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నవంబర్ 14 వ తేదీన జరిగిన బాలల దినోత్సవం సంధర్భంగా విజయవాడ గాంధీనగర్ శారదా కళాశాల సమీపంలో ఉన్నసంప్రదాయ పాఠశాలలో పలు వేడుకలను జరుపుకున్నారు. దానిలో భాగంగా ముఖ్యఅతిధిగా దుర్గా మల్లేశ్వర స్వామివారల దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.ఎస్.రామారావు దంపతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కే ఎస్ రామారావు సంస్కృతి సాంప్రదాయాల గురించి, బాలలదినోత్సవంయొక్క ప్రాముఖ్యత గురించి బాలికలకు తెలియజేశారు.ఈ వేడుకలలో విజయవాడ సంప్రదాయ పాఠశాలలో పలు కార్యక్రమాలనునిర్వహించారు . దీనిలో సాంస్కృతిక కళలు, భగవద్గీత, వినోద పరమైన ఆటలు,కంప్యూటరు పరిభాష, పాటలు, వక్తృత్వ పోటీలను పాఠశాలప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీమతి విష్ణుభట్ల పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు. అ పాఠశాల యొక్క ఉపాధ్యాయులు మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు.బాలల దినోత్సవం సంధర్భంగా జరిగిన ఈ వేడుకలలో గెలుపొందిన విద్యార్థినులకుముఖ్య అతిధిగా హాజరైన కె. ఎస్ రామారావు దంపతులచే బహుమతులనుఅందజేశారు.

## అమ్మ సందేశం



విహరించే పక్షుల్లో
విరబూసిన పువ్వుల్లో
ఎన్నెన్నో అందాలు
చిన్నారుల నవ్వుల్లో
ప్రవహించే యేరుల్లో
ప్రకాశించే దివ్వెల్లో
పరోపకారమే ఉంది!
పండించే రైతుల్లో
ప్రార్తించే పెదవుల్లో
పూజించే చేతుల్లో
దైవభక్తి ఇమిడి ఉంది
ధ్యానించే మనసుల్లో
సరిహద్దు సైనికుల్లో
భారతమ్మ సేవకుల్లో
దేశభక్తి ఉద్భవించు
త్యాగధనుల పలుకుల్లో
-గద్వాల సోమన్న,9966414580

## స్మార్ట్ మీటర్లు,ట్రూఅప్ చార్జీలపై సిపిఎం ఆందోళన



**రెడ్డిగూడెం నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలలో భాగంగా గురువారం నాడు రెడ్డిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిరెడ్డి మాధవరెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చెప్పిన మాటలు అధికారంలో వచ్చిన తర్వాత చేసే పనులకు పొంతనలేకుండా పోయిందని విమర్శించారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయనీ, స్మార్ట్ మీటర్లు, ట్రూఅప్ చార్జీలతో ప్రజలపై భారాలు వేయడం తగదని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ ధర్నాలో సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడవర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడం ఎన్డీఏ కూటమి పార్టీలకే చెల్లిందని ఆరోపించారు. అనంతరం తహసీల్దార్ సుశీలదేవి కి మెమోరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తుమ్మల వీరాస్వామి, నాయకులు ఉయ్యూరు కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 :వార్తా ప్రభ ప్రతినిధి** బాలల దినోత్సవం సందర్భంగా హరివిల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాతబస్తీలోని గాంధీజీ నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నడిపల్లి శ్రీధర్ మాట్లాడుతూ ఈరోజుల్లో పిల్లలకు విద్యతోపాటు ఇతర రంగాలలో కూడా రాణించగలిగే సామర్థ్యం ఎంతో అవసరమని, అందులో చిత్రలేఖనం కూడా ఒకటని, చిత్రలేఖనం వల్ల విద్యార్థుల్లో మానసిక ఏకాగ్రత, చురుకుదనం పెరుగుతాయని, అటువంటి చిత్రలేఖనంలో పిల్లలకు పోటీలు నిర్వహించి వారిలోని ప్రతిభను గుర్తించడానికి కృషి చేస్తున్న హరివిల్లు ఫౌండేషన్ వారిని అభినందిస్తున్నానని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం సందర్భంగా హరివిల్లు ఫౌండేషన్ వారు తమ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేసి వారిని ప్రోత్సహించడం తమకు సంతోషాన్ని కలుగజేసిందన్నారు. హరివిల్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. శశికాంత్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా గత మూడు సంవత్సరాలుగా ఎన్నో సేవాకార్యక్రమాలు చేశామని వాటితోపాటు విద్యార్థుల ప్రతిభకు ఉపయోగపడే అంశాలలో కూడా తమ సహకారం అందించేందుకు తమ హరివిల్లు ఫౌండేషన్ సభ్యులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పాఠశాల సంస్కృత అధ్యాపకులు డాక్టర్ ఎం. నరసింహాచార్యులు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్ కుమార్, ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు ఎం బాలసూర్యనారాయణ, యు కనకారావు, ఎం రవి కుమార్, నజీర్ మొహమ్మద్, పాఠశాల చిత్రలేఖనం అధ్యాపకులు శేషగిరిరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

సాహాయ ఫౌండేషన్ మరియు శిల్పారామా ఆధ్వర్యంలో.....

## విద్యార్థులకు డ్రాయింగ్, పెయింటింగ్ లలో వర్క్ షాఫ్



**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ)**:మాదాపూర్ లోని శిల్పారామా లో ఉదయం సాహాయ ఫౌండేషన్ మరియు శిల్పారామా సంయుక్త నిర్వహణ లో అనిత నేతృత్వం లో స్కూల్ విద్యార్థులకి డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వర్క్ షాప్ నిర్వహించారు వివిధ విద్య సంస్థల నుండి దాదాపుగా ఎనభై మంది చిన్నారులు డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వర్క్ షాప్ లో పాల్గొన్నారు.పిల్లలందరికీ ప్రశంస పత్రాలు ఇచ్చి ప్రోత్సహించారు.సాయంత్రం కుమారి సాత్విక శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది.కుండపై నృత్యం,దీపాంజలి,గణపతి కౌతం,బాల కనకయ్య, బ్రహ్మాంజలి,అష్టలక్ష్మి,గరుడ గమన,మొదలైన అంశాలను మోక్ష,సహస్ర,అశ్విని, జాగృతి,రోషిత,శాన్వి, జాహ్నవి,నియతి,హర్షిత మొదలైన వారు ప్రదర్శించారు. హెచ్ ఎస్ ఎల్ వి మండలి క్షమా గోయల్ వారి ఆధ్వర్యం లో చిన్నారులు వీధి నాటకం(నుక్కడ్ నాటక్) విద్య వ్యవస్థ మరియు రీల్ రియల్ అంశాల పై ప్రదర్శించారు.

# నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మెషిన్ 2.0 కమిటీ సమావేశం

**కామన్ ఇంట్రెస్ట్ గ్రూపులకు త్వరితగతిన రుణ సదుపాయం కల్పించండి**
**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**



**విజయవాడ పశ్చిమ నవంబర్ 14 (వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వ సహకారంతో విజయవాడ నగరంలో నిర్వహిస్తున్న నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ 2.0 పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో తమ ఛాంబర్ లో ఎన్ యు ఎల్ ఎం 2.0 కమిటీ మొదటి సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ కమిషనర్ ధ్యానచంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ అయినా కన్స్ట్రక్షన్, ట్రాన్స్పోర్ట్, కేర్, డొమెస్టిక్, వేస్ట్ వర్కర్స్ గ్రూప్ల ఏర్పాటు నిర్వాహణ కొరకు ఏర్పడిన ఈ కమిటీ ద్వారా ప్రజలకు నేషనల్ అర్బన్ లైవ్లి హుడ్ మెషిన్ 2.0 ద్వారా లబ్ది కలిగే చర్యలు త్వరితగతిన మొదలు పెట్టాలని, అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల సహకారంతో ఏర్పడిన కామన్ ఇంట్రెస్ట్ గ్రూప్స్ కి లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, త్వరితగతిన రుణ సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మెప్మా వారు అర్హులైన వారందరికీ కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది కలిగించాలని, నిరాశ్రయులకు షెల్టర్ హోమ్ లు, పట్టణ జీవన ఉపాధి కేంద్రాలు, లాబర్ చౌకులు, డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయవలసిందిగా సూచించారు. ఇప్పటివరకు యు సి డి వారు నిర్వహించిన ఫ్యామిలీ సోషియో ఎకనామిక్ ప్రొఫైల్ ఆధారంగా కల్పించాల్సిన రుణ సదుపాయంలో ఎటువంటి జాప్యం నిర్వహించరాదని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి ) పి.వెంకటనారాయణ, జాయింట్ డైరెక్టర్ (అమృత్)డాక్టర్ కేబీఎస్ఎన్ లత, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్) కె.ప్రియాంక, అడిషనల్ లేబర్ ఆఫీసర్ బి. కృష్ణకుమార్, ఆర్టీవో కె.వెంకటేశ్వరరావు, ఎసిపి (వెస్ట్) ఎస్వీఎస్కే దుర్గారావు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఐ సి డి ఎస్) జీ. ఉమాదేవి, ఎస్ ఎం ఎం (మెప్మా) ఆర్. ఆదినారాయణ, ఎన్ యు ఎల్ ఎమ్ కన్సల్టెంట్ డాక్టర్ కృష్ణయ్య, వి ఎం సి (యుసిడి) టెక్నికల్ ఎక్స్పర్ట్స్ డాక్టర్ ఫణి కుమార్, శేఖర్, రవిశంకర్, సుజాత, శ్యామల, సిడిపివోలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం వద్దు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 14 (వార్తాప్రభ) :** జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేయకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ కోరారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన సొసైటీ కార్యవర్గ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, ప్రభుత్వ విధానం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ స్థలం విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాలను గత ప్రభుత్వం అమలు చేయలేదని,కాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిందని, అందుకు తాము ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. అయితే ఇటీవల జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు యావత్ జర్నలిస్టులను నిరాశకు గురి చేసిందని అన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని సీఎం అనడం సరైంది కాదని అన్నారు. గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ, కాంగ్రెస్ మేనిఫెస్టో లో పేర్కొన్న ప్రకారం అర్హులైన జర్నలిస్టులందరికి వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సొసైటీ ఉపాధ్యక్షులు రాంచందర్, కోశాధికారి తన్నీరు శ్రీనివాస్, డైరెక్టర్లు భాస్కర్ రెడ్డి, బి.రామారావు, కార్యవర్గ సభ్యులు యర్రమిల్లి రామారావు,వీరేశం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సునీల్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా "చిల్డ్రన్స్ ఫెస్ట్-2024"




**కూకట్ పల్లి,నవంబర్14(వార్తాప్రభ):** బాలల దినోత్సవ వేడుకలు జవహర్ బాల్ మంచి ఆధ్వర్యంలో గురువారం కూకట్ పల్లి జె ఎన్ టి యు లో ఘనంగా జరిగాయి.దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవంబర్ 14 న బాలల దినోత్సవం చిల్డ్రన్స్ ఫెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ గౌడ్ మాట్లాడుతూ 20వ శతాబ్దపు గొప్ప ఆలోచనపరుడు, నిర్వాహకుడు, రాజకీయవేత్త, రోల్ మోడల్ లో ఒకరైన భారతదేశ మొదటి ప్రధానమంత్రి నెహ్రూ ఒకరన్నారు. దేశంలో ఇటీవల ప్రాంతం మతం కులం పేరుతో నెహ్రూ గాంధీలను మరుగున పరచాలని చూస్తున్నారని కానీ అలా ఎన్నటికీ జరగదన్నారు. కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ నెహ్రూ కు పిల్లల మీద ఉన్న ప్రేమతో ఆయన జన్మదిన చిల్డ్రన్స్ డే జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అన్నారు. దేశ స్వాతంత్ర సంగ్రామం లోనూ, మొదటి ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు సమాజానికి ఉందన్నారు ఈ సందర్భంగా చిన్నారులు చేసిన కూచిపూడి నాట్యాలు సాంప్రదాయ నృత్యాలు అహుతలను విశేషంగా అలరించాయి. బాల్ మంచ్ పిల్లలలో ఉన్న పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకొని వారి ఆశయాలను చేరుకోవడానికి ప్రోత్సహిస్తుందన్నారు. అంతేకాకుండా పిల్లల మధ్య బంధాలను ప్రోత్సహించి ఆసక్తిగా మరియు సరదాగా నేర్చుకునేలా చేస్తుందన్నారు. ఈ ఫెస్ట్ కు జిల్లాలలో ఏర్పాటుచేసిన తిత్లి యూనిట్ల నుండి పిల్లలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, గోపిశెట్టి రాఘవేందర్, కృష్ణ రాజ్ పుత్ ,సతీష్, నయీమ్ ,శివ చౌదరి, బచ్చు మల్కీ, వాసు ,రమణ ,అస్లాం, అశోక్, సుధాకర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విద్యార్థి మరియు యూత్ విభాగం ఆధ్వర్యంలో.. ... ఘనంగా బాలల దినోత్సవ సంబరాలు.



**కూకట్ పల్లి,నవంబర్14 (వార్తాప్రభ):** బాలల దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల లో బీఆర్ఎస్ విద్యార్థి మరియు యూత్ విభాగం నాయకులు బత్తుల చైతన్య యాదవ్,సంతోష్ యాదవ్, హుడిగి మహేష్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ,ఎం.ఈ.ఓ కిషన్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. అనంతరం కూకట్ పల్లి లోని మూడు అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థులకు స్విట్స్, పుస్తకాలు మరియు స్కూల్ బ్యాగులు పంపిణి చేశారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో అనిల్ యాదవ్,లోకేష్ రెడ్డి, అఖిల్ యాదవ్,భీమ్ శంకర్,ఫణి, విశ్వనాథ్ రెడ్డి,లక్కీ మరియు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు.

**ఉచిత వైద్య పరీక్షల శిబిరం**




**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):** ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని పి.జె.ఆర్ స్టేడియం నందు గురువారం ఉచిత మధుమేహ,రక్తపోటు మరియు పల్స్ పరీక్షలు సిటిజన్ హాస్పిటల్స్, నల్లగండ్ల వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " లిఈరోజు 170 దేశాలలో మధుమేహ వ్యాధి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు మరియు పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది.ఈ వ్యాధి సుమారు వంద కోట్ల ప్రజల జీవితాలపై ప్రభావం చూపుతోంది.మధుమేహం మనం తీసుకునే ఆహారం నుండి ఉత్పత్తి అయ్యే గ్లూకోజును ప్రాసెస్ చేయడంలో మరియు వినియోగించు కోవడంలో శరీరము విఫలమయ్యే రుగ్మతే డయాబెటిక్ వ్యాధి అన్నారు. జీవనశైలి కారణంగా దాదాపుగా ప్రతి కుటుంబంలో ఒక డయాబెటిక్ పేషంటు ఉన్నారు.చిన్నా పెద్దా తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది.ఇది సైలెంట్ కిల్లర్. శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపుతూ మనిషి ఆయుష్షును తగ్గిస్తూ ఉంది. ఇది దీర్ఘ కాలిక వ్యాధి.ఈ వ్యాధి వలన ఆర్థిక,ఆరోగ్య, ప్రాణనష్టం జురుగుతూ ఉంది. నష్టనివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ మరియు వరల్డ్ డయాబెటిక్ ఫెడరేషన్ సంయుక్తంగా వ్యాధిని అదుపులో ఉంచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 14వ తేదీన ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం అడ్డంకులను బద్దలు కొట్టడం అంతరాలను తగ్గించడం'బి . ఈ రోజున నిర్వహించడానికి ప్రధాన కారణం ఏమిటంటే ఇన్సులిన్ మందును కనిపెట్టిన ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన రోజు ఈరోజు కావడం.కావున ఆయన గౌరవార్థం ఈరోజున ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ వ్యాధి మూడు రకాలు.టైప్ ఎక్కువగా పిల్లలకు వస్తూ ఉంటుంది.టైప్ పెద్ద వయసు వారు ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు.మూడవది. జెస్టీషనల్ డయాబెటిస్.ఇది మహిళలకు గర్భము దాల్చిన సమయంలో వస్తూ ఉంటుంది.ఈ వ్యాధి వలన గుండె జబ్బులు,నరాలు దెబ్బతినడం,మూత్ర పిండాలు దెబ్బతినడం,కంటిచూపు తగ్గిపోవడం ,అరికాళ్ళు స్పర్శ కోల్పోవడం ,చర్మవ్యాధులకు గురికావడం,పురుషులకు అంగస్తంభన జరగకుండా పోవడం, నిరాశకు గురి కావడం,రక్తపోటు,దంత సమస్యలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు తెలుపుతున్నారు. ఈ వ్యాధి లక్షణాలు. తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి రావడం.కంటి చూపు మందగించడం. ఆకస్మికముగా బరువు తగ్గడం లేదా పెరగడం.విపరీతమైన దాహం వేయడం.నీరసంగా ఉండటం.ఎక్కువ ఆకలి వేయడం.నోరు,గొంతు ఎండిపోయినట్టు అనిపించడం.చేతులు మరియు కాళ్లకు స్పర్శ తెలియక పోవడం.చర్మంపై ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటివి కనిపించడం.చర్మం పొడిబారడం. దురదలు రావడం.వినికిడి లోపం ఏర్పడటం.మానసిక అశాంతి.శరీరంలో కొన్ని ప్రదేశాలలో చర్మం రంగు మారి దళసరి కావడం మొదలగునవి.వ్యాధి నివారణకు సమతుల్యమైన జీవనశైలినీ పాటించాలి.పోషకాహారం తీసుకోవాలి.క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.ప్రతి రోజు మందులు వాడాలి.అధిక ఫైబర్ ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి.లీన్ ప్రొటీన్లు,ఆరోగ్య కరమైన క్రొవ్వులు ఉన్న ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యం. యోగా,ధ్యానం,ఏరోబిక్ వ్యాయామం చేయాలి. ఆహారంలో ఉప్పు తక్కువగా వాడాలి.భోజనం విషయంలో సమయపాలన పాటించాలి. మనం తీసుకునే ఆహారం ఒక్కసారే కాకుండా కొద్ది కొద్దిగా ఎక్కువ సార్లు తీసుకుంటూ ఉండాలి.ఆహారంలో తృణధాన్యాలను ఎక్కువగా వినియోగించాలి.సాధారణ టీ,కాఫీలను తగ్గించి లెమన్ టీ లేదా అల్లం టీ త్రాగితే మంచిదని వైద్య నిపుణులు పేర్కొన్నారు.అత్యధిక మధుమేహ వ్యాధిగ్రస్తులున్న దేశాలలో మన దేశం రెండవ స్థానంలో ఉంది.ఆరోగ్యమే మహా భాగ్యము కావున కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరగకుండా చూసుకోవడమే ఉత్తమ మార్గం" అని పేర్కొన్నారు. "సాధారణ షుగర్ లెవెల్స్ 70 నుండి 100. అలాగే భోజనం చేసిన రెండు గంటల తరువాత 70 నుండి 130. హెచ్ బి ఏ1 సీ (మూడు నెలల సరాసరి) 6.5 ఉన్నయెడల వ్యాధి అదుపులో ఉన్నట్లే అని వైద్యనివేదికలు తెలుపుతున్నాయి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జిల్ మల్లేష్,ఉమా చంద్రశేఖర్, జనార్ధన్,శ్రీనివాస్ యాదవ్,ఎం.ఎస్ నారాయణ మరియు హాస్పిటల్ ప్రతినిధి జాకీర్ హుసేన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ...



**కూకట్ పల్లి,నవంబర్14 (వార్తాప్రభ) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లోని రామకృష్ణ వీధికి చెందిన జి ప్రసాద్ కుమారుని వివాహ వేడుకల్లో పిఏసి చైర్మన్ శేర్లింగంపల్లి శాసనసభ్యులు హరికెపూడి గాంధీ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మిత్రుడు కమిటీ సభ్యులు జి ప్రసాద్ వారి కుమారుడు బాల రాఘవేందర్ జ్యోతి వివాహ శుభకార్యానికి ముఖ్య అతిథులు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి చైర్మన్ హాజరు కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీకాంత్, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, కార్తీక్ రావు,రామచంద్రరావు, తాండవ కృష్ణ,శ్రీధర్, సూర్యనారాయణ,చంగల్ రెడ్డి, లక్ష్మీనారాయణ,కిషోర్,శ్రీనివాస్ రెడ్డి,విద్యాసాగర్ తదితరులను పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి జి ప్రసాదు దంపతులు శ్రీనివాసరావు దంపతులు నమస్కరించి అభినందనలు తెలిపారు.

# బి.జె.పి.నాయకులు శివసింగ్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యాలయం ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న బిజెపి ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ):** శేరిలింగ ంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడా లో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్నిరాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయం అందుబాటులో ఉంటుందని,గచ్చిబౌలి డివిజన్ లో మన బిజెపి కార్పొరేటర్ ఉన్నాడని,ఇంకా పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ



నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. క్యాడర్ ఇప్పటికే బలంగా ఉందని ముందు ముందు బిజెపి ని మరింత బలోపేతానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ,వారికీ మేము అండగా ఉంటామని తెలిపారు..ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్,శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి వరలక్ష్మి ధీరజ్,రాష్ట్ర నాయకులు నాగులు గౌడ్,మీన్ లాల్ సింగ్,సంతోష్ సింగ్ గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు,తిరుపతి,గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్ గౌలి,గచ్చిబౌలి డివిజన్ ఓ బి సి ఉపాధ్యక్షులు హరీష్ శంకర్ యాదవ్,సీనియర్ నాయకులు రంజిత్ పూరీ,రాజేందర్,శ్రీకాంత్ రెడ్డి,గోపాల్,రాజు,శేఖర్,రంగస్వామి,బాబ్లీ సింగ్,శేఖర్,శంకేశ్ సింగ్, అరవింద్ సింగ్,దినేష్,విశాల్ సింగ్,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "మూసి పరివాహక ప్రాంత రైతులకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం" -ఎమ్మెల్యే సామేలు



**అడ్డగూడూరు: నవంబర్ 14 (వార్త ప్రభ)** మూసీ నదిపై చెక్ డ్యాములు నిర్మించి మూసీ పరివాహక ప్రాంతా రైతులకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అడ్డగూడూరు మండలం మానాయకుంట మూసీ నదిపై చెక్ డ్యాం నిర్మాణం కోసం ఎమ్మెల్యే నీటిపారుదుల సంబంధిత అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ శివధర్మ తేజ, ఈఈ జె సత్యనారాయణ, డిఈయం సత్యనారాయణ, ఏఈఈ లు చంద్రశేఖర్, విక్రమ్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి, వల్లంబట్ల రవీందర్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, నర్సిరెడ్డి సాగర్,శ్రీశైలం,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మల్కారం కృష్ణవేణి స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేసిన జవహర్ నగర్ కో ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ నూరుద్దీన్ ఫారుక్, **(జవహర్ నగర్, వార్తా ప్రభ)**

## మౌలాలి స్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన చేసిన వడ్డెర సంఘం నాయకులు



**మల్కాజ్ గిరి నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి):** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా మల్కాజ్ గిరి మున్సిపల్ పరిధిలోని మౌలాలి గాంధీనగర్ స్మశాన వాటిక గత 80 సంవత్సరాల నుండి ఎలాంటి అభివృద్ధి లేకపోవడంతో తెలంగాణ వడ్డెర సంఘం నాయకులు అధికారులకు దృష్టికి స్థానిక ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు యిచ్చి అభివృద్ధి చెందుటకై 21 లక్షల రూపాయల నిధులు కేటాయించాలని స్థానిక మల్కాజ్ గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు దృష్టికి జిహెచ్ఎంసి కమిషనర్ గా విధులు నిర్వహించిన ఆమ్రపాలి వినతి పత్రం అందజేసిన వడ్డెర సంఘం నాయకులు వడ్డెర సంఘం నాయకుల వినతి మేరకు స్పదించిన అధికారులు నిధులు కేటాయించి పనులు మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు స్టేట్ వైస్ చైర్మన్ గండికోట కుమార్, స్థానిక నేతలు వినోద్ యాదవ్, వెంకటేష్,నర్సింగ్ రావు, రమేష్, అజయ్, సంతానం,భీమ్ రాజ్,షేకిల్, పైజల్, ఇంతాజ్, బాలరాజ్, రాజు.సుధాకర్. అశోక్,, తదితరులు హాజరుఅయ్యి కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు.

## గ్రామ కంఠం సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పణ



**దుండిగల్ నవంబర్ 14 (వార్తాప్రభ)** : దుండిగల్ మండల్ గండి మైసమ్మ, బౌరంపేట్, మల్లంపేట్, దుండిగల్, గాగిల్లాపూర్, బహదూర్ పల్లి, డి పోచంపల్లి, శంబీపూర్, నాగులూరు గ్రామాల గ్రామ ఖంఠంలోని ప్రజలు తాతలనాటి నుండి నివాసం ఉంటున్నవారు మారిన పరిస్థితులు బట్టి ప్రస్తుతం ఇంటి నిర్మాణం చేసుకోవాలన్నా లోన్ తీసుకోవాలన్నా అమ్మకాలు కొనుగోలు చేయాలన్న తల్లిదండ్రులను కోల్పోయిన వారు వారసుల పేరు మార్చుకోవాలన్న విషయంలో గ్రామకంఠం సర్టిఫికెట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఈ యొక్క గ్రామాలలో రెవెన్యూ మేళా ఏర్పాటు చేసి ఇల్లు ఇంటి స్థలం సర్వే చేసి వెంటనే గ్రామ కంఠం సర్టిఫికెట్లు మంజూరు చేయగలరని గతంలో గ్రామ పంచాయతీ ప్రస్తుతం మున్సిపాలిటీ త్వరలో జిహెచ్ఎంసి లో విలీనం ఐతే ప్రజలు ఇంకా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఈయొక్క ప్రజా సమస్య దృష్టిలో పెట్టుకొని వెంటనే చర్యలు తీసుకోవాలని కుత్బుల్లాపూర్ దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ తరపున ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. వినతి పత్రం అందజేసిన వారిలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జిల్లా ఇన్చార్జ్ అధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ఏ మల్లేష్ యాదవ్, బౌరంపేట్ బిజెపి నాయకులు ఆర్ నరసింహ చారి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాం రెడ్డి, మల్లంపేట్ బీజేపీ నాయకులు ఎంబరి ఆంజనేయులు ముదిరాజ్ దుండిగల్ బీజేపీ నాయకులు ఆకుల విజయ్, భాను గౌడ్,యశ్వంత్ పటేల్, తండా గాగిల్లాపూర్ బీజేపీ నాయకులు రోజా,వెంకటేష్ నాయక్ తదితర గ్రామాల ప్రజలు నాయకులు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా లక్ష దీపార్చన!!

**శివ నామస్మరణతో మారుమ్రోగిన దేవాలయం**
**కార్తీక శోభతో మెరిసిన మార్కండేయ శివాలయం**
**భక్తి పారవశ్యంతో పులకించిన భక్తజనం**
**శివాలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి**



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 14 (వార్తాప్రభ ప్రతినిధి)** అంగరంగ వైభవంగా లక్ష దీపార్చన కార్యక్రమం గోదావరిఖని మార్కండేయ కాలనీలో గల శివాలయంలో ఆ ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.



ఈ సందర్భంగా ప్రసిద్ధ పూజారులు వేదమంత్రోచ్ఛారణలతో పంచ అభిషేకాలు పరమ శివుడికి నిర్వహించారు. ఈ సందర్భంగా మంచి కట్ల బిక్షపతి లక్షదీపార్చన, భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. కార్తీక శోభను సంతరించుకున్న మార్కండేయ శివాలయంలో నాలుగవ రోజున అభిషేకాలు, పూజలు ఘనంగా నిర్వహించి భక్తులు శివనామస్మరణతో తమ భక్తిని చాటుకున్నారు అని తెలిపారు. ఆధ్యాత్మిక రంగాన్ని నేటి తరానికి కళ్ళకు కట్టినట్లుగా చూపించేందుకు ప్రతి సంవత్సరం వివిధ ఉత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తి పారవశ్యంతో పులకించిన భక్తజనం ప్రతి ఏటా ఉత్సవాలలో పాల్గొని ఆ నీలకంఠుడి కృపకు పాత్రులు కావడం శుభ పరిణామం అని అన్నారు. లక్షదీపార్చన ఉత్సవంలో కమిటీ సభ్యులు బండారి రాజమల్లు, గడ్డం రవి, లక్ష్మీపతి, రాజేష్, రాజిరెడ్డి, మల్లయ్య, కొమురయ్య, శ్రీనివాస్, ఎల్లయ్య, సాంబమూర్తి, సతీష్, రమేష్, వేణు, లలిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

## సముద్ర స్నానానికి వచ్చే భక్తులకు ఏర్పాట్లను పరిశీలిస్తున్న టి. డి.పి.నేత గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మచిలీపట్నం మండలం, మంగినపూడి సముద్రం వద్ద కార్తీక పౌర్ణమి సముద్ర స్నానాలు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పార్కింగ్ స్థలమును ఏర్పాట్లు, రాత్రి పూట లైటింగ్ సంబంధించి, భక్తులకు తాగునీరు, పిల్లలకు పాలు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలను చేసిన కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ. క్లస్టర్ ఇంచార్జి లంకే శేషగిరి. ఈ కార్యక్రమంలో కొక్కిలిగడ్డ జయకృష్ణ, కొక్కిలిగడ్డ నరసింహాస్వామి,లంకే హరి, పలువురు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**కృత్తివెన్ను,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బాలల దినోత్సవం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు భారత తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్ర పటానికి హెచ్ ఎమ్ ఏసు పాదం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ బాలలతోబాలలపై వేదింపులు లేని సమాజంకోసం కృషి చేస్తానని,బాల కార్మికులు లేని లోకాన్ని నిర్మిస్తానని,బాలల చదువులు భవిష్యత్తుకు బాటలు వేస్తామని బంగారు – బాల్యం 'ప్రతిజ్ఞ చేయించారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ కు బాలల అన్నా,గులాబీలు అన్నా చాలా ఇష్టం అని,అందుకే ఆయన జన్మ దినాన్ని బాలల దినోత్సవం గా జరుపుకుంటున్నాము అని వారు అన్నారు.విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.బహుమతులు అందజేశారు.ఈ కార్య క్ర మంలో విజయ్ కుమార్, యేసు బాబు, మురళీ కృష్ణ, జి రాజ్య లక్ష్మి , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**పెడన,నవంబర్ 14 (వార్తాప్రభ) :** సిడింబి అగ్రహారంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ గ్రంథాలయవరోత్స వాలు గురువారం ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ రాజశేఖరరెడ్డి గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ అనూహ్యంగా పెరిగినప్పటికీ పుస్తక పఠనాన్ని ఎవరూ మరచిపోలేరన్నారు. పుస్తకం యొక్క ప్రాధాన్యత ఎప్పటికీ అలాగే ఉంటుందన్నారు. గ్రంథాలయ ప్రాముఖ్యతను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు 1968 నుంచి ఇండియన్ లైబ్రరీ అసోసియేషన్ వారు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 20వ తేదీ వరకు విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులకు అందజేయనున్నారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్ శేషారెడ్డి కార్యదర్శి సుగుణ రెడ్డి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఇ వి ఎల్ నాయుడు వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ ఏ ఓ బాపూజీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు - ఎక్సైజ్ సిఐ జె. శ్రీనివాస్

● ఒక బెల్టు....ఆరుగురిపై బైండ్ ఓవర్లు



**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ జె. శ్రీనివాస్ హెచ్చరించారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మైలవరం పరిధిలో గురువారం జరిపిన దాడులలో భాగంగా జి.కొండూరు మండలంలోని గడ్డమణు గు గ్రామానికి చెందిన యర్రగుంట శాంత కుమారి అనే మహిళ అనధికారికంగా మద్యం అమ్ముతుండగా ఆమెను అరెస్ట్ చేసి 6 మద్యం సీసాలు స్వాధీనం చేసు కున్నట్లు ఎక్సైజ్ సిఐ తెలిపారు.అరెస్ట్ చేసిన మహిళ పై మైలవరం ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు చేసామన్నారు. అలాగే ముగ్గురు పాత ముద్దాయిలను జి.కొండూరు తహశీల్దార్ ఎదుట,మరో ముగ్గురిని మైలవరం తహశీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండ్ ఓవర్ చేయటం జరిగిందన్నారు.ఈ దాడుల్లో ఎస్ఐ దుర్గా ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు ఘన సన్మానం..



**గిద్దలూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి. పిచ్చయ్య కు ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన ఆత్మీయ అభినందన సభ జరిగింది. ఉపాధ్యాయ సిబ్బంది అవార్డు గ్రహీత అయిన డాక్టర్ పిచ్చయ్య యొక్క సేవలను ప్రశంసించి దుశ్శాలువ, పూలమాలతో ఘన సన్మానం చేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ... జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లె తన జీవితంలో మర్చిపోలేని మైలురాయని తాను ఈ పాఠశాలలోనే పనిచేస్తూ 2019లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా, 2024లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందానని అన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, హిందీ భాషాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొని ఘన సత్కారం చేశారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు




**కంచికచర్ల,నవంబర్ 14 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి, బాలలు దినోత్సవం సందర్భంగా కంచికచర్ల నెహ్రూ సెంటర్ లో గల జవహర్ లాల్ నెహ్రూ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త మందా వజ్రయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కొట్టారు రవిబాబు,సూదుల పూర్ణచంద్రరావు తో కలిసి గురువారం నాడు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కంచికచర్ల పట్టణంలో నెహ్రూ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త మందా వజ్రయ్య మాట్లాడుతూ మన భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ చేసిన సేవలను కొనియాడారు. అలాంటి గొప్పవారు చరిత్ర నేటి బాలలు తెలుసుకోవాలని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ మన దేశాన్ని ఎంతో ఇష్టంతో ప్రేమించారని అలాగే బాలల అంటే అంతకంటే ఇష్టంగా ప్రేమించారని అందుకే నెహ్రూ పుట్టిన రోజును బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని, మనకు స్వాతంత్ర్య వచ్చి ఏడు దశాబ్దాల గడిచినప్పటికి చాచా నెహ్రూ పేరు బాలల మదిలో పదిలంగా ఇంకా ఉందంటే అయన పిల్లలను ఎంత ఇష్టపడేవారు అనేది అర్ధమవుతుందని అన్నారు. మన జాతీయ నాయకులు గురించి నేటి బాలలకు తెలియజేయడం అత్యంత అవసరమని, ప్రతి తల్లిదండ్రులకు దేవుడు ఇచ్చిన వరం పిల్లలు అని, భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలు పట్ల ప్రేమ ఆప్యాయత అమితమైనదని, నెహ్రూ తన రాజకీయ జీవితం మాత్రమే కాకుండా పిల్లలు తో తన జీవిత ముడిపడి ఉండేది. పిల్లలు నెహ్రూ ను చాచా అని ముద్దుగా పిలుచుకునే వారు చాచా నెహ్రూ కూడా పిల్లలంటే చాలా ఇష్టం.ఆయణ ఎప్పుడూ పిల్లలు మధ్య ఉండేందుకు ఇష్టపడేవారని అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టారు రవిబాబు సూదుల పూర్ణచంద్రరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## ట్రిపుల్ ఐటీ నూజివీడు నందు జాతీయ మెటలర్జికల్ సదస్సు



**నూజివీడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ట్రిపుల్ ఐటీ నూజివీడు నందు గల మెటలర్జీ & మెటీరియల్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ మెటలర్జీ దినోత్సవం వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా "నేషనల్ సింపోజియం ఆన్ మెటలర్జీ, మెటీరియల్స్, & మ్యానుఫ్యాక్చరింగ్" పేరుతో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు NIT వరంగల్ మెటలర్జీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. N.కిశోర్ బాబు, JNTU విజయనగరం మెటలర్జీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. జి. స్వామి నాయుడు, కుశలవ ఇంటర్నేషనల్ పరిశ్రమ డైరెక్టర్ వై. గోపాల్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముఖ్య అతిథిలతో కలిసి ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్, డీన్ రత్నాకర్, మెటలర్జీ విభాగాధిపతి డా. బి. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఇలాంటి జాతీయ సదస్సులు ద్వారా మెటలర్జీ రంగంలో నూతన ఆవిష్కరణలను, పురోగతులను ప్రఖ్యాత శాస్త్రవేత్తల ద్వారా విద్యార్థులకు జ్ఞానం కల్పించి, ఈ రంగంలో ఉత్తమంగా తీర్చిదిద్దడమే ధ్యేయం అన్నారు. ప్రొఫెసర్ డా. N. కిశోర్ బాబు, విమానయాన రంగం, నౌకా రంగంలో విరివిగా ఉపయోగించే 'టైటానియం ఎల్లాయ్స్' పై అధునాతన జ్ఞానాన్ని విద్యార్థులకు అవగాహన కల్పించేలా స్ఫూర్తిదాయకంగా ప్రసంగించారు. మరొక స్పీకర్ JNTU విజయనగరం మెటలర్జీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా. జి. స్వామి నాయుడు, 'సివియర్ ప్లాస్టిక్ డీఫార్మేషన్' విధానంలో మ్యానుఫ్యాక్చరింగ్ చేసే ప్రక్రియల గురించి విద్యార్థులకు లెక్చర్ ఇచ్చారు. పరిశ్రమల రంగం నుండి విచ్చేసిన మరొక ముఖ్య అతిథి, శ్రీ వై. గోపాల రావు, ఇంజిన్ లైనర్స్ లో వాడే పదార్థాలు – వాటి తయారీ విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేలా లెక్చర్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీటెక్ మెటలర్జీ విద్యార్థులు, ఇంజినీరింగ్ ప్రాజెక్ట్ లో భాగంగా చేసిన పరిశోధనలకు సంబంధించిన సైంటిఫిక్ పోస్టర్లు ప్రదర్శించారు. అలాగే మెటలర్జీ ఇంజనీరింగ్ టెక్నాలజీ సంబందించిన ప్రోటో టైపు మోడల్స్ కూడా ప్రదర్శించారు. మెటలర్జీ విభాగాధిపతి డా.బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మెటలర్జీ రంగంలోని మేధావి వర్గం నుండి విద్యార్థులు అధునాతన జ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, ఇంజనీరింగ్ నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా సదస్సు జరిగినందుకు హర్షిస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యితర అడ్మినిస్ట్రేటివ్ అధికారులు లక్ష్మణరావు, శ్రీనాథ్, బ్రహ్మస్వాములు, ఇంజనీరింగ్ విభాగాధిపతులు, అలాగే మెటలర్జీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు వీరశ్రీను, శివ, మధుసూదన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**నూజివీడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** శ్రీ అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో నవంబర్ 14 బాలల దినోత్సవము జరపటమైనది,. వ్యాసరచన, చిత్రలేఖనం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ బావిశెట్టి వీరయ్య నెహ్రూ చిత్ర పటానికి పూలమాలంకృతము చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని రాధికారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బొమ్మలు వేయటం అలవాటు చేసుకోవాలని మరియు జాతీయ నాయకులు గూర్చి తెలుసుకోవాలని, బాలల దినోత్సవము ప్రాముఖ్యత గూర్చి వివరించడం జరిగినది. సోషల్ ఉపాధ్యాయులు విఠల్ బాబు బాలల దినోత్సవము గూర్చి వివరించడం జరిగినది. తెలుగు ఉపాధ్యాయులు మోహన్ రావు ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరిగినది వ్యాసరచన జూనియర్ విభాగంలో గీతిక ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతిలక్ష్మి ప్రసన్న, తృతీయ బహుమతి జ్యోత్స్న. సీనియర్ విభాగంలో సారిక ప్రథమ బహుమతి, విశాల ద్వితీయ బహుమతి ,ప్రవీణ తృతీయ బహుమతి సాధించారు. చిత్రలేఖనం జూనియర్ విభాగంలో వసంత సాయి ప్రథమ బహుమతి, హర్ష ద్వితీయ బహుమతి ,శోభన తృతీయ బహుమతి సీనియర్ విభాగంలో లక్ష్మి ప్రథమ బహుమతి, వర్షిణి ద్వితీయ ,ఐశ్వర్య తృతీయ బహుమతి సాధించారు. కబడ్డీ జూనియర్ బాలురు, జూనియర్ బాలికలు, సీనియర్ బాలురు ,సీనియర్ బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగినది అని ఫిజికల్ డైరెక్టర్ రవీంద్ర తెలిపారు. పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుని జల్లులక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడ జరిగినది.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఛైర్మన్ బావిశెట్టి వీరయ్య, ఉపాధ్యాయులు రవీంద్ర, లక్ష్మి ,విఠల్ బాబు, బాలు, సాకారవి , దోమా మేరీవిజయలక్ష్మి, సౌజన్య ,మోహన్ రావు, కృష్ణవేణి, రాధిక నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి, నారాయణ ,రంగారావు, శిరీష పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**కృత్తివెన్ను,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బంటుమిల్లి స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజుని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ సి 2024 లో అత్యధిక మార్కులు591/600 సాధించిన విద్యార్థిని వి. నాగలక్ష్మి,శ్రీ విద్య లకు నగదు బహుమతిగా 10116 రూపాయలను రెండవ అత్యధిక మార్కులు 586/600 సాధించిన విద్యార్థులు జే. శ్రీకృష్ణ తేజస్, బి శ్రీలక్ష్మి లకు 5116 రూపాయలను సబ్జెక్టు వారీగా 100/100 సాధించిన విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 34500 నగదు రూపంలో విద్యార్థులకు అందించడం జరిగింది. అలాగే ఎస్ ఎస్ సి 2024 లో 500 మార్కులు పైన సాధించిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటలు పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు మెమొంటో లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న చిరంజీవి చౌదరి మాట్లాడుతూ మన ఊరు మన చెట్టు మన సంపద అనే నినాదంతో ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ వారు 10000 విత్తనాలను, 3000 పైగా మొక్కలను విద్యార్థులకు ఉచితంగా అందించడం అభినందించదగ్గ విషయం అని మొక్కలను పెంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు. విద్యార్థులతో మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. మొక్కల పెంపకం వలన కలిగే ఉపయోగాలను భవిష్యత్ తరాలకు కాలుష్యం ఉంది కాపాడాలంటే మొక్కలు ఆధారమని కార్యక్రమంలో ప్రసంగించిన అతిథులు పేర్కొన్నారు అనంతరం ఉచితంగా వివిధ మొక్కలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన వివిధ విజయాలను వివరించారు. అలాగే క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మరిన్ని విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన మన ఊరు మన చెట్టు మన సంపద లాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మొక్కల పెంపకం పై అవగాహనకు దోహదం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిరంజీవి చౌదరి ( ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ అమరావతి ఆంధ్ర ప్రదేశ్) బి ఎస్ సి శేఖర్ సింగ్ ( మచిలీపట్నం డివిజనల్ ఉప విద్యాశాఖ అధికారి ) బి త్రిపుర సుందరీ దేవి (బంటుమిల్లి మండల విద్యాశాఖ అధికారి 1) డి వీరాంజనేయులు ( ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ) వై పావని( అసిస్టెంట్ ప్రొఫెసర్ సిద్దార్థ కాలేజ్ ) తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఎన్ శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవి అకాడమీ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు




**కోడూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** కోడూరులోని జీవి అకాడమీ స్కూల్ నందు గురువారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. స్కూల్ నందు నిర్వహించిన ఆట పోటీలలో, జనరల్ నాలెడ్జ్ క్విజ్ పోటీలు ఇలా పలు కార్యక్రమాలు నిర్వహించి ఆ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తొలుత భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీవి అకాడమీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులందరూ చిన్ననాటి నుంచి చదువుతోపాటు క్రమశిక్షణ కలిగి ఉండాలని పలు సలహాలు సూచనలు అందించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## బాల బాలికల్లో అంతర్లీనకళలను ప్రోత్సహిద్దాం




**ఆగిరిపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బాలబాలికల్లో అంతర్లీనంగా దాగివున్న కళలను ప్రోత్సహిస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలరని ఇండియన్ అయిల్ కార్పొరేషన్ సీనియర్ సేల్స్ ఆఫీసర్ వి.సుమేధ అన్నారు. బాలల దినోత్సవ సందర్భముగా మండలం లోని తోటపల్లి లో గల హీల్ పారడైజ్ చిల్డ్రన్స్ హోం నందు గురువారం స్థానిక భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేఫ్టీ క్లీనింగ్ మరియు బాలల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బాలబాలికలకు నిర్వహించిన వక్తృత్వ,వ్యాసరచన, పాటల పోటీల్లో గెలుపొందిన 34 మంది బాలబాలికలకు భాగ్యలక్ష్మి ఇండేన్ గ్యాస్ అధినేత పాలడుగు శ్రీనివాసరావు, మానేజింగ్ పార్టనర్ పి.మాధవి లు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమములో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్య ప్రసాద్, సి.ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ బి. సాయిబాబు, మిక్కిలినేని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవం వేడుకలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు విద్యార్థినిలు కేరింతల మధ్య ఆహ్లాదకరంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటల పోటీలు సంస్కృతిక కార్యక్రమాలు సహబంతి భోజనాలు నిర్వహించడం జరిగింది. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు శ్రీమతి జడ్పిటిసి గంగాభవాని చేతుల మీదగా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీపీ నగేష్, మండల విద్యాశాఖ అధికారి 2 బి సురేష్, ఏఎస్ఐ రాజు, రిటైర్డ్ క్రీడా ఉపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్రరావు, పాఠశాల పేరెంట్స్ కమిటీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం లాకు సమీపంలో రోడ్డు ప్రమాదం



**కృత్తివెన్ను,నవంబర్ 14 (వార్తాప్రభ) :** 216 జాతీయ రహదారి కృత్తివెన్ను మండలం లక్ష్మీపురం గ్రామం నందు లాకు సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మండలానికి చెందిన దోమనగొంది గ్రామ వాస్తవ్యుడు బసవాని పెంటయ్య యొక్క కుమారుడు బసవాని శ్రీను లక్ష్మీపురానికి పని నిమిత్తమై ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి తన స్వగృహానికి చేరుకునే క్రమంలో తనకు తానుగా అదుపుతప్పి రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న కృత్తివెన్ను ఎస్ఐ ఏ పైడి బాబు తన సిబ్బందితో ప్రమాద స్థలానికి చేరుకుని ప్రమాదానికి గురైన శ్రీనును హైవే మొబైల్ అంబులెన్స్ లో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించరు ఎస్సై ఏ పైడి బాబు మాట్లాడుతూ.... రోడ్డుప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేసి, ఆ వెను వెంటనే పోలీస్ స్టేషన్ కు విషయం తెలియజేసారని, విషయం తెలుసుకున్న తాము వెంటనే ఘటనా స్థలికి చేరుకున్నామని, అయినప్పటికీ 108 వాహనం రాలేదని, పోలీసు సిబ్బందితోపాటు స్థానికులు 108 కు సమాచారం ఇచ్చినా కూడా ఎంతసేపు నిరీక్షించినా ఇక ఫలితం లేదని, ఆలస్యం చేస్తే వ్యక్తి ప్రాణానికి ముప్పని తలంచి పోలీసు సిబ్బందివారు హైవే మొబైల్ అంబులెన్స్ కు ఫోన్ చేసి ఆ వాహనంలో గాయాల పాలైన శ్రీ–ను ను మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం అతనికి ప్రాణాపాయస్థితి ఏమీ లేదని ప్రాణాలతో బయటపడ్డాడని ఎస్సై పైడి బాబు తెలియజేశారు.అయితే స్థానికులు 108 సిబ్బంది పట్ల తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. సమాచారమిచ్చినా, పదేపదే చరవాణి ల ద్వారా విషయాన్ని తెలియపరిచినా ఎంతసేపు ఎదురు చూసినా 108 వాహనం రాకపోగా సదరు సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం పలు విమర్శలకు దారి తీసి స్థానికంగా ఈ విషయం చర్చనీయాంశమైంది. ఈ విషయంపై అతని కుటుంబీకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచి..... సకాలంలో పోలీసు వారు స్పందించి శ్రీనుని కాపాడగలిగారని లేకుంటే అతని ప్రాణాలు గాలిలో కలిసి పోయేవని.. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన 108 సిబ్బంది పట్ల ఉన్నత స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కెసిబిఎస్ లో సహకార వారోత్సవాలు



**కాకినాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ది కాకినాడ కో–ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ(కేసిబిఎస్) లో గురువారం సహకార వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. కే సి బి ఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. తొలుత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి కార్యదర్శి, డైరెక్టర్లు, ఉద్యోగులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ చీమలకొండ గంగాధరం తొలుత మాట్లాడుతూ సహకార వ్యవస్థ ప్రయోజనాలను వివరించారు. కే సి బి ఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు మాట్లాడుతూ సహకార రంగంలో కొనసాగుతున్న కే సి బి ఎస్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించి ఎంతో విజయవంతంగా నడుస్తోందన్నారు. సహకార వ్యవస్థ మరింత బలోపేతం చేసే దిశగా కే సి బి ఎస్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. సమావేశంలో కే సి బి ఎస్ డైరెక్టర్లు ముత్తా మధు, ముమ్మిడి వెంకటరమణ, కోసూరి లక్ష్మీప్రసాద లావణ్య,ఓబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కే సి బి ఎస్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవత శాఖ ఆధ్వర్యంలోపండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. భారతదేశపు తొలి ప్రధాని ప్రవేశపెట్టిన పంచవర్ష ప్రణాళికలు ఆయన ముందుచూపుతో భారత దేశ అభివృద్ధికి ఏర్పాటు చేసిన ఐఐటీలు మరియు భారీ నీటి తల ప్రాజెక్టులు ఈనాడు మనం సుభిక్షంగా ఉండటానికి ఎంతో దోహదం చేశాయని రాష్ట్ర కన్వీనర్ మారిపోయిన కోటేశ్వరరావు తెలిపారు నెహ్రూ గురించి అధ్యక్షులు జై రామచంద్ర రావు వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ గంట సత్యనారాయణ, డైరెక్టర్ రామచంద్ర రావు, వేగిరెడ్డి సూర్యనారాయణ, పీవీఎస్ చలం, కార్యదర్శి గణేష్, కార్యవర్గ సభ్యులు సూర్యనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదువుకోవాలి..

● 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి సుబ్రహ్మణ్యం.. ● మండల న్యాయసేవాధికార కమిటి, గుడివాడ వారీ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు..



గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా ది ఛైర్మన్ మరియు పదకొండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, మండల న్యాయ సేవాధికార కమిటి, గుడివాడ శ్రీ జి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శ్రీ గుత్తా రామకృష్ణ టౌన్ హైస్కూలు నందు ఘనంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ పిల్లలందరూ కష్టపడి కాకుండ ఇష్టపడి చదువుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రుల పట్ల మరియు గురువుల పట్ల గౌరవ మర్యాదగా ఉండాలన్నారు. ముఖ్యంగా మీ భవిష్యత్తు మొత్తం ఇపుడు ఈ తరగతులయందే నిర్దేశించబడుతుందని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అలాగే పానెల్ లాయర్లు రఫీ, సౌదమణి, విమలాదేవి మరియు పారాలీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంధాలయ వారోత్సవాలు ప్రారంభం







గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : షా గులాబ్ చంద్ ప్రధమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను విశ్రాంత గ్రంథాలయ కార్యదర్శి దుగ్గిరాల ఆనందమోహన్ బోస్, మున్సిపల్ మేనేజర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జవహార్ లాల్ నెహ్రూ సరస్వతి మాత చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు భావి భారత చిన్నారులకు బంగారు బాటలుగా నిలవాలన్నారు. ఎందరో మహానుభావులు గ్రంథాలయాల వినియోగించుకుని తమ జీవితానికి బాటలు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ, కీర్తి కుమార్ జీవత్ డి ఆర్ బి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులకు విచిత్ర వేషధారణ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పాఠకులు, సాహితీ వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ -శాఖా గ్రంథాలయం.. :** గురువారం శాఖా గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు. తొలుత గ్రంథాలయ నిర్వాహకురాలు పి. శాంతి స్వాగతించగా అధ్యక్షులుగా టిడిపి ఇంచార్జ్ తుమ్మల సుబ్బారావు, పొట్లూరి వెంకటేశ్వరరావు, జి. వినోద్ కుమార్ (జనసేన పార్టీ ఇంఛార్జ్) మరియు తెలుగుయువత అధ్యక్షులు రెడ్డి షణ్ముఖ లు సరస్వతిదేవీ, నెహ్రూ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలనీ పిలుపునిచ్చారు. తరువాత పాఠశాల విద్యార్థులకు గన్నీబ్యాగ్స్, మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి అవిర్నేని వెంకటేశ్వరరావు, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చౌటపల్లి - శాఖా గ్రంథాలయం నందు.. :** నెహ్రూ జయంతి ని పురస్కరించుకొని మండల పరిధిలోని చౌటపల్లి గ్రంథాలయ శాఖ నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సర్పంచ్ వెలగలేటి రమ్య, గ్రామ పెద్దలు ఎక్స్ సర్పంచ్ అట్లూరి రమాదేవి, అట్లూరి తిరుమల రావు, అట్లూరి గాంధీ, అట్లూరి వెంకటరత్నం లు జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలవేసి.. నెహ్రూ దేశాన్ని చేసిన సేవలు గురించి తెలియజేసారు. ముఖ్యంగా పిల్లలు పట్ల ఆయనకు ప్రేమాభిమానాన్ని వివరించి.. గ్రంథాలయ వారోత్సవాల నిర్వహణ గురించి విశిష్టత గురించి ఈ వారం రోజులు నిర్వహించబోయే కార్యక్రమాల గురించి గ్రంథాలయ నిర్వాహకుడు జి రత్నచంద్ర వివరించారు. అలాగే గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించబోయే వివిధ పోటీలు గురించి తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు.

# ఆదిత్య బధిరుల పాఠశాల లో లయన్స్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) : లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ ప్రెసిడెంట్ కళ్లేపల్లి నారాయణరావు సహకారం తో నూజివీడు రోడ్డు ఏపూరు ఆదిత్య బధిరుల పాఠశాల విద్యార్థులకు బాలల దినోత్సవ సందర్భంగా 60 మంది విద్యార్థులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళ్లేపల్లి నారాయణరావు మాట్లాడుతూ దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజుని మనం బాలల దినోత్సవముగా జరుపుకుంటున్నామని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. ఆదిత్య బధిరుల పాఠశాల విద్యార్థులతో బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్ట్ తాడి రంగారావు, ఆదిత్య ప్రిన్సిపల్ ఆకుల వెంకట రమణ, వ్యాయామ ఉపాధ్యాయుడు భాగ్యరాజు, అంబళ్ల వెంకట రంగారావు, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ పోటీల్లో ఏఎన్నార్ కళాశాల విద్యార్థులకు పతకాలు



గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ పోటీలలో విజయవాడ ఎస్ఆర్ఆర్ అండ్ సి.వి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నిర్వహించారు. ఈ పోటీల లో కళాశాల విద్యార్థులైన మహిళల విభాగములో పవర్ లిఫ్టింగ్ 49 కేజీల విభాగంలో బత్తిన తేజశ్రీ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం వెండి పతాకం మరియు పురుషుల విభాగం లో పవర్ లిఫ్టింగ్ పోటీలలో 59 కేజీల విభాగంలో బి. అభిషేయ్ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం బంగారు పతకం, 83 కేజీల విభాగంలో బొల్లా శ్రీనివాసు ఎంబీఏ ద్వితీయ సంవత్సరం వెండి పతకం, 105 కేజీల విభాగంలో నాగులపల్లి సుహాస్ ఎంబీఏ మొదటి సంవత్సరం బంగారు మరియు వెండి పతకం అలాగే జి దుర్గా సత్యనారాయణ బంగారు పతకం, బి ఏ మొదటి సంవత్సరం, బాడీ బిల్డింగ్ పోటీలలో 65 కేజీల విభాగంలో నత్త నితీష్ కుమార్ ఎంఎస్సీ కెమిస్ట్రీ కాంస్య పతాకం మరియు 55 కేజీల విభాగంలో బౌలింగ్ అభిషేక్ బిఎస్సి కంప్యూటర్ సైన్స్ ద్వితీయ సంవత్సరం వెండి పతాకం నాగులపల్లి సుహాసి ఎంబీఏ మొదటి సంవత్సరం జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి జె ఎస్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్.కే ప్రసాద్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కే.ఎస్.అప్పారావు, కోశాధికారి పర్వతనేని కృష్ణ ప్రసాదు, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి బిఎస్ఎస్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ వీర్ల గోపి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సమయ పాలనతో ఎన్నో పనులైనా సాధ్యమే!

● టాక్ షో ల ప్రయోక్త కిరణ్ ప్రభ



గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : సమయ పాలన, అంతకు మించినపని మీద శ్రద్ధ నిబద్ధతలు ఉంటే ఒకే రోజులో ఎన్ని పనులైనా విజయవంతంగా నిర్వహించవచ్చని భావకవి, రచయిత సామాజిక మాధ్యమాల లో టాక్ షో ల ప్రయోక్త, కౌముది అంతర్జాల పత్రికా సంపాదకుడు "కిరణ్ ప్రభ" అభిప్రాయపడ్డారు. విదేశాలలో సాఫ్ట్ వేర్ ఉద్యోగంలో ఉన్న ఆయన జిల్లాకు వచ్చిన సందర్భంగా పట్టణ బుక్ క్లబ్, ఉపద్రష్ట ఫౌండేషన్ లు ఆయనతో శ్రోతల ఇష్టాగోష్టి ని ఉపద్రష్ట ధర్మ సత్రంలో బుధవారం రాత్రి ఏర్పాటుచేశాయి. ఆయన మాట్లాడుతూ దివి సీమ లోని తన స్వగ్రామం అయిన పాపనాశనం నుంచి తన సాహితీ ప్రస్తానం ప్రారం భమైందంటూ, తాను చేస్తున్న లెక్కకు మించిన కార్యక్రమాల సరళిని వివరించారు. సాంకేతిక పరిజ్ఞానంతో తాను చేసే కార్యక్రమాలు ఎంతో వ్యయ ప్రయాసలు, సమయం పట్టేవి అయినా సాహిత్యాభిలాష, ఆసక్తి, పట్టుదల అంతకు మించి శ్రోతల ప్రోత్సాహం తోనూ, శ్రీమతి సహకారంతో ఇన్ని కార్యక్రమాలు నిర్వహించగలిగానని చెప్పారు. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డా॥ వంశీ కృష్ణ అధ్యక్షత వహించి కిరణ్ ప్రభ దంపతులను సభకు పరిచయం చేసి ఆయన చేస్తున్న సుదీర్ఘ కాలం సేవలను ప్రస్తుతించారు.. ఉపద్రష్ట చారటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉపద్రష్ట రామస్వామి శాస్త్రి సభకు స్వాగతం పలికి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పట్టణ సాహితీ సంస్థల తరఫున సాహితీమిత్రులు సంస్థ నిర్వాహకుడు వసుధ బసవేశ్వర రావు పుష్ప గుచ్ఛమిచ్చి స్వాగతించగా.. చివరగా నిర్వాహకులు కిరణ్ ప్రభ దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణం లోని వివిధ సాహితీ సాంస్కృతిక, నాటకకళా సంస్థల ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో విడుదల కానున్న డ్రింకర్ సాయి టీజర్



హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) : హనుమాన్ జంక్షన్ కు చెందిన ప్రముఖులు కాకాని బాబు అరుణ దంపతుల కుమారుడు కాకాని ధర్మ రెండవ చిత్రం డ్రింకర్ సాయి విడుదల సిద్ధంగా ఉంది. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ను శుక్రవారం సాయంత్రం 3 గంటలకు హనుమాన్ జంక్షన్ లోని కె యస్ టాకీస్ లో లాంచ్ చేయనున్నారు. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ హనుమాన్ జంక్షన్ వస్తున్నారు. ధర్మ ,ఐశ్వర్య శర్మ జంటగా నటించిన చిత్రం డ్రింకర్ సాయి. ఈ సినిమా ఫస్ట్ లుక్ ను హైదరాబాద్ లో ప్రముఖ దర్శకులు మారుతీ ఇటీవల విడుదల చేశారు. ఎవరెస్ట్ సినిమాస్ స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై బసవరాజు శ్రీనివాస్ , ఇస్మాయిల్ షేక్ , బసవరాజు లహరీదర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని కిరణ్ తిరుమలశెట్టి దర్శకత్వంలో రూపొందించారు. ధర్మ మొదటి చిత్రం సింధూరం కాగా రెండవ చిత్రం డ్రింకర్ సాయి.

# నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలి!




గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :పనులు లేక, ఆదాయాలు తగ్గి అవస్థలు పడుతున్న ప్రజలు నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటటంతో పస్తులుండే పరిస్థితి దాపురించిందని ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ కృష్ణాజిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డు లోని సీపీఐ జెండా సెంటర్ లో గురువారం ఉదయం జరిగిన నిరసన కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన ప్రభుత్వం ఇసుక సరఫరాను నిలిపి వేసినందున వేలాది కార్మికులు ఉపాధిని కోల్పోయారని, వారికి పెరిగిన ధరలు పెనుభారమయ్యాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఇసుకను విడుదల చేయటంతో బాటు నిత్యావసరాల ధరలను అదుపు చేయాలని, ఎన్నికల సందర్భంగా ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాన్ని అమలు చేసి బడుగు జీవులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఇ. కుమార్, కె. వి. రామస్వామి, సి హెచ్. ఉదయ్ కుమార్, జి. శేఖర్, బి. చంటి, కె. గోపి, సి హెచ్. నాగేంద్ర, టీ. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కోటి దీపోత్సవం - శ్రీ స్వామి వారీ కళ్యాణ మహోత్సవం..



గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : అవనిగడ్డ లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం పురస్కరించుకొని కోటి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, వారి తనయుడు మండలి వెంకట్రామ్ విచ్చేసి కార్తీక దీపాలు వెలిగించి.. కళ్యాణ మహోత్సవంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా దేవస్థానం వేద పండితులు కళ్యాణమూర్తులకు నవవిధ హారతులు ఇచ్చారు. భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ కమలానంద భారతీ స్వామి విచ్చేసి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఆలయ ధర్మకర్తలు పోతరాజు భాస్కరరావు దంపతులు, దేవాదాయ శాఖ ఈఓ యార్లగడ్డ శ్రీనివాసు, కమలానంద భారతి స్వామిని, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు మత్తి శ్రీనివాసరావు, తుంగల వెంకటగిరి, వందలాదిగా భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం ప్రజా పోరు



వీరులపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) : మండలం జుజ్జూరు కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అధిక ధరలు విద్యుత్ బారాలు మహిళలపై దాడులు ఉచిత ఇసుక ఇటీవల సంబంధించిన వరదలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కార్యక్రమం నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జుజ్జూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ప్రజా పరిషత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వారికి సభ్యులు కోట కళ్యాణం సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి ప్రజా సంఘాల నాయకులు షేక్ జుబేదా సోమేశ్వర్ సుందర్ రావు గోపి నాయక్ షేక్ జాని సేద లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొని ఈ మండలంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అసంపూర్తిగా నిర్మాణమైన వైరా కట్టలేరు నదిపై పల్లంపల్లి దాములూరు బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. మండలంలో వివిధ గ్రామాల్లో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జుజ్జూరు గ్రామంలో ఇళ్ల స్థలాలు కోసమని చెరువును పూడ్చిన చెరువుని పూడిక తీయాలని చెరువుగ ఏర్పాటు చేయాలని కోరారు.

# అధికారులు మారినా... నిద్రమత్తు వీడని కాకినాడ నగరపాలకసంస్థ




కాకినాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : గత కొద్ది నెలలుగా కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో పలువురు అధికారులు ఎన్నికల అనంతరం బదిలీలు కాగా, మరికొందరు సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు. అయితే ఆ అధికారులు బదిలీపై వెళ్లి నెలలు గడుస్తున్నా... కాకినాడ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కొందరు ప్రబుద్ధుల కారణంగా కార్యాలయంలో ఉన్న బోర్డులపై పాత పేరే దర్శనమిస్తోంది. దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా కాకినాడ నగరపాలకసంస్థ కార్యాలయంలో ఉన్న బోర్డుపై సమాచార హక్కు చట్టం కింద ఏర్పాటు చేసిన బోర్డు దర్శనమిస్తోంది. అత్యంత విలువైన సమాచారహక్కు చట్టం ద్వారా సమాచారం చెప్పే అధికారుల పేరే మార్పుచేయకుండా ఉన్నారంటే నగరపాలక సంస్థలో ఉద్యోగులు ఎంత బాగా పనిచేస్తున్నారో అర్థం చేసుకోవాలి. అప్పిలేట్ అథారిటీగా ఉన్న సీహెచ్ నాగనరసింహరావు మున్సిపల్ ఆర్జేడీగా బదిలీ అయ్యారు. అలాగే కార్పొరేషన్ ఆఫీసర్, మేనేజర్గా ఉన్న కర్రి సత్యనారాయణ అకౌంటెంటుగా బదిలీ అయ్యారు. ఈ మార్పులు జరిగి చాలాకాలం అవుతున్నా అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొందరు ఉద్యోగులు తాము ఆడిందే ఆటగా పనిచే స్తూ నగరపాలకసంస్థకు చెడ్డపేరు తెస్తున్నారు. ఇటువంటి ఉద్యోగులపై ఇకనైనా ఉక్కుపాదం మోపి సమాచారం తెలియచేసే బోర్డులను మార్పు చేయాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పెరికీడు శివాలయం కు మూడున్నర లక్షల వెండి సామాగ్రి బహుకరించిన భక్తులు



హనుమాన్ జంక్షన్,నవంబర్ 14 (వార్తాప్రభ) : బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలోని శ్రీ ముక్తి కాంత ముక్తేశ్వర స్వామి దేవస్థానం కు హనుమాన్ జంక్షన్ తిమ్మనీడుకు చెందిన జాస్తి విజయలక్ష్మి రూ.1.50 లక్షల విలువ చేసే పూజా సామాగ్రి విరాళంగా అందించారు. ఆమె మామ జాస్తి రామలింగేశ్వరరావు, భర్త కృష్ణకిశోర్ జ్ఞాపకార్థం స్వామి వారికి అభిషేకం నిర్వహించేందుకు వెండి ధార పాత్ర, కంచు గంటను బహుకరించారు. ఈ వెండి వస్తువులను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులకు జాస్తి విజయలక్ష్మి, కుమార్తె కృష్ణ కుమారి, బిందుమాధవ్ లు అందించారు. కాగా, మరో భక్తుడు, బాపులపాడుకు చెందిన తమ్మలాల శ్రీనివాసరావు, నాగ రంగమ్మ దంపతులు, కుమారులు రామకృష్ణ, రామస్వామి, రామ వీరస్వామి రూ. లక్ష విలువ చేసే వెండి ఆభరణాలు ఆలయానికి విరాళంగా అందజేశారు. ముక్తికాంత అమ్మవారికి వెండి కిరీటం, కర్ణాభరణం ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులకు అందించారు. దాతలకు ఆలయ అర్చకులు శ్యామ్, మహేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు నక్కా బాబు, నందూరు సత్య వెంకటేశ్వర శర్మ, పుట్టి కోటేశ్వరరావు, షేక్ సాంబశివరావు, కొత్తూరు నాగరాజు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు



చల్లపల్లి: అవనిగడ్డ,నవంబర్ 14 (వార్తాప్రభ) : గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలని చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణ కుమారి పేర్కొన్నారు. చల్లపల్లి శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జెండా ఆవిష్కరించి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా కృష్ణ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలని సూచించారు. పోటీ పరీక్షలకు హాజయ్యే విద్యార్థులకు కాలవాల్సిన అనేక పుస్తకాలు గ్రంథాలయాలలో అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి కే. గణేష్ కుమార్ పర్యవేక్షించారు.

# ఠాగూర్ గ్రంధాలయంలో గ్రంధాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



విజయవాడ, నవంబర్ 14 (వార్తాప్రభ) : 57 వ జాతీయ గ్రంథాలయ వాంత్సవాలను పురస్కరించుకుని ఈరోజు విజయవాడ నగరం లోని బందర్ రోడ్ లోని ఠాగూర్ గ్రంథాలయం లో జాతీయ గ్రం థాలయ వారోత్సవాలను విజయవాడ సెంట్రల్ శాసన సభ్యులు బోండా ఉమామహేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయ్యంకి వెంకటరమణయ్య, రవీంద్రనాద్ ఠాగూర్ మరియు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటులకు పులమాలలు వేసి నివాళులు అర్పించారు. బాలలకు మిఠాయిలు పంచి బాలల దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. శాసన సభ సమావేశాలు వుండి కూడా ఇక్కడకు విచ్చేసి నందుకు గ్రంథాలయ కార్యదర్శి రవికుమర్.వి అభివందనలు తెలయజేశారు . అనంతరం మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని, గ్రంథాలయ విశిష్టతను కొనియాడారు. గ్రంథాలయున్న పరిశీలించి పాఠకులతో ముచ్చటించి కష్టపడితే విజయ శిఖరాలను చేరుకోవచ్చు అని చెప్పారు.ఎన్. బాలస్వామి కార్పోరేటర్ మాట్లాడుతూ గ్రంథాలయములు దేవాలయముల వంటివి, గ్రంథాలయాల అభివృద్ధికి మా ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సాహితీవేత్త డా..జి.వి. పూర్ణచంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి - కె.రమాదేవి, ఏం. ఈ . ఓ.విజయ్ కుమార్ విజయవాడ సెంటర్, గ్రంథాలయ సిబ్బంది వై. ధనలక్ష్మి, డి. రమేష్, కె.రాంబాబు, పి.ఫణి, ఈ .వి.కుమర్ మరియు పాఠకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల షెడ్యూలు విడుదల..




గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) : ఎన్టీఆర్ స్టేడియం ఎగ్జిక్యూటివ్ కమిటీ ఏర్పాటుకు ఎన్నికల నిర్వహణ షెడ్యూల్ విడుదల.. ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన ఎలక్షన్ ఆఫీసర్ అయిన స్టేడియం కమిటీ కార్యదర్శి, గుడివాడ ఆర్డీఓ జి. బాల సుబ్రహ్మణ్యం.. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఎన్నికల నిర్వహణపై.. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఒక వైస్ చైర్మన్, ఒక జాయింట్ సెక్రటరీ, 12 ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుల పోస్టులకు ఎన్నికల ప్రక్రియ నిర్వ హిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ క్రమంలో ఈనెల 14 నుండి 23వ తేదీ వరకు గల ఎన్నికల షెడ్యూల్ వివరాలు పేర్కొన్నారు. 14వ తేదీ ఓటర్ల జాబితా ముసాయిదా ప్రచురణ, 16వ తేదీ ఓటర్ల జాబితా అభ్యంతరాల స్వీకరణకు చివరి తేదీ, 18వ తేదీ ఓటర్ల జాబితా తుది ప్రచురణ.. 19వ తేదీ ఎన్నికల నోటీసు, 22వ తేదీ నామినేషన్ పత్రాల సరఫరా, 23వ తేదీ (9.00 మే. ఉదయం 12.00 మధ్యాహ్నం) ఎన్టీఆర్ స్టేడియం మీటింగ్ హాలులో నామినేషన్ల స్వీకరణ.. 23వ తేదీ (12.00 పి.ఎం. నుండి 2.00 పి.ఎం) నామినేషన్ ఫారమ్ల పరిశీలన, మధ్యాహ్నం 2.00 నుండి 3.00 వరకు నామినేషన్ల ఉప సంహరణ, 3.00 పి.ఎం. నుండి 4.00 పి.ఎం. వరకు పోటీదారుల మధ్య ఎన్నికల సందర్భంలో పోల్ నిర్వహించడం.. సాయంత్రం 4.15కు ఓట్ల లెక్కింపు మరియు ఎన్నికల ఫలితాల ప్రకటన.. చివరగా సాయంత్రం 4.30కు కొత్తగా ఎన్నికైన సభ్యుల ప్రమాణం జరుగుతుందని ఆర్డీఓ తెలిపారు.



గురువారం శ్రీ ద్వారకా సాయి సేవా సమితి వారీ చే బిజెపి నాయకులు భక్తితత్పరులు మట్టా ప్రసాద్.. ముడా చైర్మన్ గా ఎన్నిక కాబడిన సందర్భంలో శ్రీ ద్వారకా సాయి సభ్యులు వారిని వారి ఆఫీసు నందు శాలువాతో బొకేతో సత్కరిస్తున్న దృశ్యం.. ఈ సందర్భంగా శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, దుద్దుపూడి నారాయణమూర్తి, లక్ష్మి భాగవతుల ఉమామహేశ్వరి, వెంకటలక్ష్మి, నారగాని సుబ్రహ్మణ్యేశ్వర రావు, దావు మోహన్ రావు డిల్లేశ్వరరావు ఇతర సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు అందజేశారు.
-గుడివాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# అవసరాలకు తగ్గట్టుగా సహజ వనరు లు వినియోగించుకోవాలి-ఎంపీపీ

● కమ్యూనిటీ హాల్ లో జిపిడిపి పై ప్రజా ప్రతినిధులకు ఒకరోజు శిక్షణ







**జి.కొండూరు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ప్రకృతిలో లభించే సహజ వనరులను అవసరానికి తగ్గట్టుగా సద్వి నియోగం చేసుకోవాలని ఎంపీపీ వేము లకొండ లక్ష్మీ తిరుపతమ్మ పేర్కొన్నారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కమ్యూనిటీ హాలులో గురువారం గ్రామపంచాయతీ అభివృద్ధి ప్లానింగ్ (జిపిడిపి)పై మండలంలోని 22 గ్రామపంచాయతీల సర్పంచ్ లు, ఎంపిటిసి సభ్యులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రేడ్ 5 సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లుకు ఏపీఎస్ఐఆర్ డిపిఆర్ సారధ్యంలో ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఎంపిడివొ బి.వి.రామకృష్ణారావు నాయక్ అధ్యక్షత న జరిగిన శిక్షణా తరగతులలో ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచు కొని భవిష్యత్ తరాల వారి మనుగడకు దృష్టి సారించేలా ఏర్పరిచిన తొమ్మిది సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఆధారంగా చేసుకుని 2025-26 ఆర్థిక సంవత్సర మునకుగాను గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించ డం జరుగుతుందని తెలిపారు.ఎంపిడి వొ రామ కృష్ణారావు నాయక్ మాట్లాడు తూ పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులు, గ్రామ సభల నిర్వహణ,మహిళలు,బాలల సభలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు.పేదరికం, నిర్మూలన ఎంత శాతం మేర ఉందో వివరించారు.ఈ కార్యక్రమానికి ఎంపిడివొ కోర్స్ డైరెక్టరుగా, విస్తరణాధికారి కె.శ్రీనివాసరావు అసిస్టెంట్ కోర్స్ డైరెక్టరుగా వ్యవహరించారు.ఈ శిక్షణ తరగతులలో వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు,ఐసీడీఎస్ మైలవరం ప్రాజెక్టు జి.కొండూరు, వెలగలేరు సెక్టార్ల సూపర్వైజర్లు,జోజి కటాక్షం, అన్నమ్మ అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన గని - శాసనసభ్యులు బోండా ఉమా



**విజయవాడ,నవంబర్ 14 (వార్తాప్రభ) :** చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణ పురం నందు ది 14-11 - 2024 న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభ సభ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరు కావడమైనది. శాసనసభ్యులవారు జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలు ప్రారంభించడమైనది. తదుపరి బాలల దినోత్సవం సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం సందర్భంగా నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు లర్పించడమైనది. శాసనసభ్యుల వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం ఒక అలవాటుగా మారాలని అన్నారు. గ్రంథాలయమునకు సంబంధించిన కథల పుస్తకాలు జనరల్ నాలెడ్జ్ తదితర పుస్తకాలు చదవడం వల్ల క్రమశిక్షణ, విజ్ఞానం పెరుగుతాయని అన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అన్నారు. అంతేకాకుండా గంథాలయాలతో పాటు టెక్నాలజీని కూడా ఉపయోగించుకోగలిగితే ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు . పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత మరియు బాలల దినోత్సవ ప్రాముఖత గురించి వివరించారు. తదుపరి 33 వ డివిజన్ కార్పొరేటర్ శర్వాణీ మూర్తి మాట్లాడుతూ విద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. జీవితంలో అభ్యున్నతి సాధించాలంటే గ్రంథాలయాలు ఎంతో దోహదపడతాయన్నారు. కావునా ప్రతి విద్యార్థి ప్రతిరోజూ గంథాలయంలో ఒక గంట సమయం కేటాయించాలని అన్నారు. తదుపరి శారదా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీ ధర్ గారు మాట్లాడుతూ చాచా నెహ్రూ జన్మదిన విశేషాలు వివరించడమైనది. గ్రంథాలయాలు గురించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అభ్యున్నతికి గ్రంథాలయాలు దోహదం పడుతాయని అన్నారు. గంథాలయాలను ఉశయోగించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. తదుపరి ఏకే. టి.పి స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్రీ నివాసులు మాట్లాడుతూ పూర్వకాలంలో గ్రంథాలయాలు అందరికీ అందుబాటులో ఉండేవి కాదన్నారు. ఉన్నత వర్గాల వారికి మాత్రమే అందుబాటులో ఉండేవన్నారు. ప్రస్తుతము గ్రంథాలయాలు అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. కావున ప్రతి విద్యార్థి తమ ఖాళీ సమయాన్ని గ్రంథాలయంలో వెచ్చించి భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు. తదుపరి రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి మాట్లాడుతూ గ్రంథాలయాల్లోని విజ్ఞానం అపరిమితమన్నారు. తదుపరి ప్రాథమిక పాఠశాల ఇన్చార్జ్ షర్మిల మాట్లాడుతూ చిరిగిన చొక్కాఅయిన తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో అన్నారు. గంథాలయాదికారి పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ సమాచార విప్లవం ఎంత ప్రబలంగా ఉన్న గంథాలయాలు శాశ్వత మున్నారు. తదుపరి శ్రీ పంచమి వేద కూచిపూడి నృత్యాలయం నుండి కూచిపూడి నృత్య పోటీలలో పాల్గొని విజేతలైన చిన్నారులు అక్షర , ఐశ్వర్య కు ప్రథమ, ద్వితీయ విజేతలుగా శాసనసభ్యులు వారిచేతులమీదుగా షీల్డ్ బహుమతులుగా అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో నాళం కోటేశ్వరరావు 33 వ, డివిజన్ ప్రెసిడెంట్ మరియు శ్రీ పంచ వేద కూచిపూడి నృత్యలయం టీచర్ కావ్య కంచర్ల, రిటైర్డ్ టీచర్స్ ఎం .అనురాధ , నళిని, రిటైర్డ్ ఉద్యోగి ఆర్. శ్రీనివాసులు, విద్యావేత్త బి. వినోద్ కుమార్ గ్రంథాలయ సిబ్బంది గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ తదితరులు పాల్గొనడమైనది.తదుపరి విద్యార్థులకు స్నాక్స్ అందజేయడమైనది. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసినది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె



**కంకిపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలోని కోలవెన్ను గ్రామంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెనమలూరు శాసనసభ్యులు ప్రారంభించారు. దీనిలో భాగంగా ధాన్యం లోడుతో ఉన్న ట్రాక్టర్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోడె ప్రసాద్ మాట్లాడుతూ రైతు పండించిన దాన్యం చివరి గింజ వరకు కూటమి ప్రభుత్వం కొంటుందన్నారు. ధాన్యం అమ్మిన 48 గంటల్లోనే రైతు ఖాతాలోకి డబ్బులు జమవుతాయని తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని పంపించుకునే విధంగా వెసులుబాటు ఉందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతులు నుంచి ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు డబ్బులు వెయ్యకపోయినా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు చెల్లించిందన్నారు. ఈ కార్యక్రమాలు ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, సర్పంచ్ సిహెచ్ సురేష్, ఉప సర్పంచ్ కంచర్ల చిన్ని, ఎంపీటీసీ, తాసిల్దార్ భవనారాయణ, మండల వ్యవసాయ శాఖ అధికారి మాధురి కిరణ్, టిడిపి జనసేన సమన్వయకర్త రాజా, కూటమి ప్రతినిధులు సూదిమల్ల రవీంద్ర, తుమ్మల జగదీష్, కంచర్ల శేషగిరి, పెరవలి చిట్టిబాబు, కంచర్ల మోహన్, ఆదినారాయణ, కళ్యాణి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఏకత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



**వీరులపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ఏకత్వా పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను గురు వారం ఘనంగా నిర్వహించిన్నట్లు ఉపాధ్యా యులు అడపా నాగ సూర్యవతి తెలిపారు. వీర్లపాడు మండలం పొన్నవరంలో గల ఏకత్వా పాఠశాలలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు బాలల దినోత్సవం పురస్కరించుకొని విచిత్ర వేషధారణతో, నృత్య సంగీతంతో, నేటి విద్యార్థులు ప్రవర్తన తీరుపై ఉపాధ్యాయుల డ్రామాతో విద్యార్థులందరినీ అలరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సూర్యవతి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు నవంబర్ 14వ తేదీ యొక్క ప్రత్యేకతను, పండిట్ జవహర్లాల్ నెహ్రూ కి విద్యార్థుల పట్ల ఉన్న అమితమైన ప్రేమానురాగాలను గురించి వివరించారు. అనంతరం పాఠశాలలోని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన వ్యాయామ విద్యా విభాగాధిపతి విజయ్ కుమార్ గోగులముడి, గణిత ఉపాధ్యాయులు కోనేటి బ్రహ్మం, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు సుష్మ ని ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ డైరెక్టర్స్ అమరనేని మనోజ్, సింధూర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.

# కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



**కలిదిండి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** ఈరోజు కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం,కలిదిండి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో బాలల దినోత్సవం,ఎంతో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కైకలూరు మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్,అడ్వకేట్ దేవరపల్లి శివప్రసాద్,శ్రీనివాస నర్సింగ్ హోమ్ డాక్టర్ త్రివేణి,రూరల్ సీఐ బి.రవికుమార్,ఎస్ ఐ వెంకటేశ్వరరావు,బిజెపి లీడర్ చిట్టూరి రవీంద్ర,ఎక్స్ పిఎసిఎస్ చైర్మన్ వి కళ్యాణి మరియు రాష్ట్ర మాల మహానాడు విద్యా విభాగ అధ్యక్షులు జక్కుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.విద్యార్థులకు 12 రోజులు నాలెడ్జ్ నాకౌట్ ప్రోగ్రాం నిర్వహించి ఆ ప్రోగ్రాంలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సభకు హాజరైన వారిచేత బహుమతులు బహుకరించబడినవి. కమ్మిలి విఠల్ రావు మాట్లాడుతూ,విద్యార్థులు కనబరిచిన ప్రతిభకు ఎంతో ఆనందంగా ఉందని ఇలా ఎన్నో విజయాలు సాధించాలని చెప్పి అభినందించారు.కరసాము పోటీలలో మన మండలాన్ని గల్లీ నుండి ఢిల్లీకి ఎంతో గర్వకారణంగా ఉందని అభినందించారు.స్కూల్ కరెస్పాండెంట్ సానా వెంకట రామారావు మీనా సరస్వతి , మరియు ప్రిన్సిపల్ కేజే పాండురంగారావు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెల్వడంలో నేడు ఉచిత వైద్య శిబిరం

**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలోని వెల్వడం గ్రామంలో కమిటీ హాల్ నందు మిషన్ డైరెక్టర్ లంక కరుణాకర్ దాస్ ఆధ్వర్యం లో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మెట్రోపాలిటన్ చర్చ్ పాస్టర్ ఎస్ మనషే ప్రకటనలో తెలిపారు.మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమయ్యే వైద్య శిబిరంలో చర్మవ్యాధి నిపుణులు, కార్డియాలజిస్ట్, పలకనాలజిస్ట్, గైనకాలజిస్ట్, ఇ ఎన్ టీ, శిశు వైద్యులు, నేత్ర నిపుణులు, ఆర్థోపెడిక్ నిపుణులు,షుగర్ పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేయ నున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

# బిఎంఆర్ రెసిడెన్సీ లో సందడిగా బాలల దినోత్సవం వేడుకలు..



**కూకట్పల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని హైదర్ నగర్ బిఎంఆర్ రెసిడెన్సి లో గురువారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా గడిపారు వివిధ ఆటల పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులుకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన విబిరుషి నేత..



**ఎల్బీనగర్, నవంబర్ 14 (వార్తాప్రభ) :** భారత మాజీ ప్రధాని నెహ్రూ జన్మదిన సందర్భంగా చిన్నారులందరికీ తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ యూనియన్, రాష్ట్ర అధ్యక్షుడు విబిరుషి నేత బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్న పిల్లల కల్మషంలేని మనసు వారి ఆలోచనలు జవహర్లాల్ నెహ్రూకుఎంతో ఇష్టం అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత నిర్మాతలని, వారి బంగారు భవిష్యత్తు కోసం మనమంతా కలిసి పని చేద్దామన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

● బ్రోచర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్



**కంకిపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలును ప్రారంభిం చారు. దీనిలో భాగంగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వారోత్సవాల బ్రోచర్ ను ఆవిష్కరించారు . గ్రంథాల య నిర్వాహకులు మాట్లాడుతూ ది 14.11, 2024 నుండి ది 20.11.2024 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ వారోత్సవాల్లో భాగంగా బాలల దినోత్సవం సందర్భంగా గురువారం గ్రంథాలయంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని జవహర్లాల్ నెహ్రూ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టి శేషు బాబు మల్లేశ్వర రావు అలాగే రైతు భరోసా కేంద్రం ఉద్యోగులు పాల్గొనినారు.

# ఆటిజం క్లినిక్ ప్రారంభం




**పిఠాపురం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా, ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి డాక్టర్.ఉమర్ ఆలీషా ఆటిజం క్లినిక్ ను యంబియం.మల్టీ స్పెషాలిటీ హోమియో క్లినిక్ ను పిఠాపురం ప్రాంగణం నందు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటిజం వ్యాధితో బాధపడుతున్న పిల్లల సంఖ్య పెరుగుతోందని ఆటిజం వ్యాధికి హోమియో వైద్య విధానం ద్వారా మంచి ఫలితాలు పొందవచ్చు అని అన్నారు.అనంతరం యంబియం మల్టీ స్పెషాలిటీ హోమియో క్లినిక్ చీఫ్ కన్సల్టెంట్ ప్రొఫెసర్ డా.పింగళి ఆనంద కుమార్ మాట్లాడుతూ హోమియో పిల్లల నిపుణులైన డాక్టర్ పుల్లా ఉమామహేశ్వరి ఆటిజం వ్యాధిపై విస్తృత పరిశోధన చేసారని చిన్న పిల్లల్లో ప్రవర్తన లోపం అన్ని రకాలైన చిన్న పిల్లల వ్యాధులకు చికెన్ చాందించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆజిమా జహారమ్మ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ అహ్మద్ అలీషా ,పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ హుస్సేన్ షా,ప్రొఫెసర్ ఈశ్వర ప్రసాద్,డాక్టర్ ఆర్ ఆర్ అమ్మాజీ ,డాక్టర్ పుల్లా ఉమామహేశ్వరి, దొండపాటి ఉమా మహేశ్వరి , ఏవివి సత్యనారాయణ, నాగబాబు, సాయికుమార్ ,సుజాత పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు నిరసన



**కంకిపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** విద్యుత్ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాల మోపే ప్రభుత్వ విధానాన్ని విరమించుకోవాలని ల సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పంచకర్ల రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కంకిపాడు లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ప్రజా పోరులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ అధిక ధరలతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు, మహిళలు, పిల్లలు దళితులపై హత్యాచారాలు, దాడులు పెరిగిపోతున్నాయి అన్నారు. ప్రభుత్వంలో భాగమైన పవన్ కళ్యాణ్ సైతం మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమవుతుందని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యల్ని పరిశీలించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు .విశాఖ ఉక్కును ప్రైవేటీకరించవద్దని, జమిలి ఎన్నికలు వలన ప్రజలకు ఏమి ఉపయోగం లేదన్నారు. కంకిపాడు మండల కార్యదర్శి టి నరేష్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పోరుతో సిపిఎం పార్టీ ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టిందన్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా వైఫల్యం చెందారన్నారు. గ్రామాలలో సైతం నిరుద్యోగులు రోజురోజుకీ పెరిగిపోతున్నారని, ఉద్యోగాలు లేక పరిశ్రమలు లేక అసంఘటిత సంఘ కార్మికులు పెరిగిపోతున్నారన్నారు. రోడ్లు సరి చేయించాలని, ఆక్రమణలకు గురైన స్మశాన వాటికలను సర్వే చేయించి నడక మార్గం ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వి శివశంకర్, సిహెచ్ శ్రీహరి, వి జాన్ మోజెస్, జె రవి, వి మరియదాసు, ఎం చంటిబాబు, వి సునీత, పి దుర్గా ప్రసాద్, నాయకులు టి దివ్య, సిహెచ్ వి రెడ్డయ్య, వి వెంకటేశ్వరరావు, వి జోజి, పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగపరచుకోండి



**కంకిపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండలంలోని ఉప్పులూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఎన్. సి. డి 3.0. యూనివర్సల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ఉచిత వైద్య పరీక్షలను కార్యక్రమము ఎంపీపీ నెరుసు రాజ్య లక్ష్మి గురువారం ప్రారంభించారు. దీనిలో భాగంగా ఎంపీపీ మాట్లాడుతూ నోటి,రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ల పై అవగాహన కల్పించడంతో పాటు ముందుజాగ్రత్తగా పరీక్షలు నిర్వహించనున్నారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ తప్పక వినియోగించుకోవలన్నారు.వైద్యాధికారి డా.సంతోష చంద్రిక మాట్లాడుతూ 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని దీనిపై ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహిస్తూన్నారని క్యాన్సర్ అనుమానితులను గుర్తించి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తున్నామని అందరూ తప్పక ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ లాం .సోనియా , డా.అంజు, డా.సాయి నిఖిత , ఎం పి హెచ్ ఈ ఓ కృష్ణారావు, సూపర్వైజర్ లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ ఎన్ ఎం లు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ఐ.ఎన్.టి.యు.సి త్యాగరాజన్ , రజాక్ లకు వినతి పత్రం ఇచ్చిన సత్తుపల్లి డి.ఎల్.ఆర్ కార్మికులు



**సత్తుపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** సత్తుపల్లి పట్టణంలోని జే.వి.ఆర్ సి.హెచ్.పి లో విధుల నిర్వహిస్తున్నటువంటి కాంట్రాక్ట్ ఉద్యోగుల పలు సమస్యల గురించి ఐ.ఎన్.టి.యు.సి జనరల్ సెక్రటరీ త్యాగరాజన్ , కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు వినతి పత్రం అందించారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులకు సంబంధించి ప్రతినెల జీతం చిట్టీలు ఇప్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగతో పాటుగా కుటుంబ సభ్యులకు కూడా వైద్య సదుపాయం కల్పించాలని , కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇప్పించాలని , ఇతర సమస్యలపై నాయకులతో చర్చించారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల వాళ్ళ సమస్యలపై జనక్ ప్రసాద్ మినిమం వేజెస్ బోర్డ్ అడ్వైజర్ చైర్మన్ , ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనరల్ దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంట్రాక్ట్ ఉద్యోగులు త్యాగరాజన్ , రజాక్ లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి బ్రాంచ్ నాయకులు గౌస్ , తీగల క్రాంతికుమార్ , బట్టి విక్రమార్క , పోగుల నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) , రామారావు ( ఫిట్ సెక్రటరీ జె.వి.ఆర్ ఓ.సి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి ) , లక్ష్మణరావు , కే సూర్య , ఎం నరేష్ , టి కృష్ణ , సిహెచ్ ప్రభాకర్ , కే వెంకటేశ్వర్లు , ఎం రామారావు , వనమా గాంధీ , ప్రవీణ్ కుమార్ , రామకృష్ణ , గోపాల్ రావు , ఇతర డి.ఎల్.ఆర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న డైరెక్టర్ కొడాలి వినోద్



**ముదినేపల్లి,నవంబర్ 14 (వార్తాప్రభ) :** కైకలూరు నియోజకవర్గం,ముదినేపల్లి మండలం,ముదినేపల్లి గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో మొదటి రోజు బాలల దినోత్సవం సందర్భంగా ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన మరియు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటములకు పూలమాల వేసి నివాళులర్పించారు.తదుపరి విద్యార్దిని విద్యార్థులకు తమ ప్రసంగం ద్వారా ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాన్ని సదిన్వియోగ పరచుకొని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు.అందరూ అన్ని రకాల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ,గౌతమ్ స్కూల్ టీచర్ కే,వెంకట సుబ్బారావు,లైబ్రేరియన్ శ్రీదేవి,ఇండో సాక్సన్ స్కూల్, జడ్పీ స్కూల్ ,గౌతమ్ స్కూల్, ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కంకిపాడులో టిడిపి సభ్యత్వం నమోదు



**కంకిపాడు,నవంబర్ 14 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడులోని విజయలక్ష్మి థియేటర్ సెంటర్లో టిడిపి సీనియర్ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ పార్టీ అధ్యక్షుడు చలవాది రాజా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం వరకు నిర్వహిస్తున్నట్లు దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్ కాకమాను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన ప్రభుత్వ లక్ష్యం - ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి

● మండల పరిషత్ సభా మందిరంలో జిపిడిపి పై ప్రజాప్రతినిధులకు ఒకరోజు శిక్షణ





**మైలవరం,నవంబర్ 14 (వార్తాప్రభ) :** పేదరిక నిర్మూలనే లక్ష్యంతో ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరా నికిగాను గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలను రూపొందించడం జరుగు తుందని ఎంపీపీ ఇస్లావత్ ప్రసన్న రాణి అన్నారు.రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ సభా మందిరం లో గురువారం ఎంపిడివో పి.అనురాధ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్లానింగ్ (జిపిడిపి)పై మండలంలోని 13 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు,ఎంపిటిసి సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శు లు, గ్రేడ్ 5 సెక్రటరీలు,డిజిటల్ అసిస్టెంట్లుకు ఒకరోజు శిక్షణా తరగతు లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ తరాల వారి మనుగడకోసం ఏర్పరిచిన తొమ్మిది సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను ఆధారంగా ప్రభుత్వం జిపిడిపి రూపొంది స్తుందన్నారు.ఎంపిడివొ అనురాధ గ్రామ పంచాయతీ కి వచ్చే నిధులు, గ్రామ సభల నిర్వహణ,తదితర అంశాలపై అవగాహన కలిగించారు. పేదరికం, నిర్మూలన ఎంత శాతం మేర ఉందో వివరించారు.ఈ కార్యక్రమానికి ఎంపిడివొ కోర్స్ డైరెక్టరుగా వ్యవహరించారు.ఈ శిక్షణ తరగతులలో వివిధ శాఖలకు చెందిన మండలస్థాయి అధికారులు,ఐసీడీఎస్ సూపర్వైజర్లు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది హాజరయ్యారు.